VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి, నల్గొండ : మంగళవారం, 01.09.2026
సంపుటి : 09 సంచిక : 84 , పేజీలు : 12 , వెల:రూ . 5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH
www.velthuru.com



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31: భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న ప్రణబ్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని నివాసంలో వారి చిత్రపటానికి నివాళుల ర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్.

COVERNMENT OF INDIA
BRICS INDIA 2026
స్థైర్యం, ఆవిష్కరణ, సహకారం మరియు సుస్థిరత కొరకు నిర్మాణం
BRICS సదస్సు
12-13 సెప్టెంబర్ 2026 న్యూఢిల్లీ, భారతదేశం
ప్రజల కేంద్రీకృత విధానం
మానవతా స్ఫూర్తికి ప్రథమ ప్రాధాన్యత

CBC 14129/13/0011/2627

## మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





- 52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవైన బ్రిడ్జి నిర్మాణం..
- మూసీలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా ఇబ్బంది తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం.
- మెరుగు కానున్న అంబర్ పేట, మూసారాంబాగ్ కనెక్టివిటీ..

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవైన బ్రిడ్జి నిర్మాణం మూసీలో లక్షా యాభై వేల క్యూసె క్కుల వరద వచ్చినా ఇబ్బంది తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం మెరుగు కానున్న అంబర్ పేట, మూసారాంబాగ్ కనెక్టివిటీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు వి హనుమం తరావు, ఎంపీ లు అసదుద్దీన్ ఒవైసీ,అనిల్ కుమార్ యాదవ్,అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ , జూబ్లీహిల్స్ ఎంఎల్ ఏ నవీన్ యాదవ్ , ఎంఎల్ ఏ మల్ రెడ్డి రంగా రెడ్డి,మాజీ ఎంపీ మధు యాష్కీ, ప్రభుత్వ ఉన్నతాధికారులు

- అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి గారి స్పీచ్ పాయింట్స్..
- హైదరాబాద్ విశ్వనగరంగా మారి విద్య, ఉద్యోగ అవకాశాలతో పాటు ఐటీ, సినిమా పరిశ్రమలకు అవకాశం ఇచ్చింది..

▶ మిగతా 2లో

## శివారులోని గల్లీగల్లీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తాం

- అభివృద్ధిలో కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తెస్తున్నా
- రూ.630 కోట్ల యూసీఎఫ్ నిధులతో మోడల్ రోడ్లు
- 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, 1 స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి
- రూ.130 కోట్లతో 80 కి.మీల పొడవునా వాటర్ డ్రెయిన్స్
- రూ.80 కోట్లతో డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్
- 130 ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఏడేళ్లలో రూ.22 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడి
- మేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి 45వ డివిజన్ లో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 31:**

## అగ్రిస్టాక్ అమలులో తెలంగాణకు కేంద్రం మరో ప్రోత్సాహకం - మంత్రి తుమ్మల

- తొలి మైలురాయి పూర్తి చేసినందుకు రూ.175 కోట్ల ప్రోత్సాహకం మంజూరు - మంత్రి తుమ్మల
- ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రోత్సాహకంగా రూ.424 కోట్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం



- డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణకు దక్కుతున్న మరో కీలక గుర్తింపు - మంత్రి తుమ్మల

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

## జాతీయ జలశక్తి సదస్సులో తెలంగాణ సమగ్ర జలభద్రత నమూనా

- దేశానికి దిశానిర్దేశం చేసేలా రాష్ట్ర జలవనరుల నిర్వహణ విధానం
- కేంద్రం,-రాష్ట్రాల సమన్వయంతో సుస్థిర జలభద్రతకు ఉమ్మడి కార్యాచరణ
- 25.70 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరీకరణ - 9.70 టీఎంసీల నిల్వ సామర్థ్యం పునరుద్ధరణ
- జియోట్యాగింగ్‌తో నిధుల వినియోగంలో పారదర్శకత - ఫలితాలపై జవాబుదారీతనం



- గొలుసుకట్టు చెరువుల వ్యవస్థకు సమగ్ర, దీర్ఘకాలిక పరిరక్షణ

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 31:**

## భూభారతితో దశాబాల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

- సర్వే చేసి రైతులకు భూ ఆధార్‌తో పట్టాదార్ పాస్‌బుక్కులు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: మంత్రి పొంగులేటి

**వెలుతురు హైదరాబాద్, మహబూబాబాద్ ఆగస్టు 31:**

రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొం టున్న దశాబ్దాల భూ సమస్యలను ఒక్కొక్కటిగా



పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



## తుక్కుగూడలో నర్స్ శిరీష హత్యపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 31:**

## పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలి: వి. శ్రీనివాస్ గౌడ్

- జీఓ 97, శక్తి స్కీమ్‌ను రద్దు చేసి పాత పద్ధతిలో పాలిటెక్నిక్ విద్య కొనసాగించాలి
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి
- కాంగ్రెస్ హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలి: మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**న్యూఢిల్లీ, వెలుతురు, ఆగస్టు 31:**



తెలంగాణ రాష్ట్రంలో జీఓ 97, శక్తి స్కీమ్‌ను రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న విధానంలోనే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చేయూత పెన్షన్ దరఖాస్తులకు మరో 15 రోజుల గడువు పెంపు

- మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సెప్టెంబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియ, దివ్యాంగుల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వ నిర్ణయం



**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 31:**

## రాష్ట్రంలో 'గుండా రాజ్యం' నడుస్తోంది

- బీజేపీ కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య
- పూర్తిస్థాయి హోంమంత్రి లేకే ఇంటెలిజెన్స్ వైఫల్యం.. దాడుల సంస్కృతికి సీఎం రేవంతుదే బాధ్యత
- పాలనా వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే దాడులు..భౌతిక దాడులతో బీజేపీని భయపెట్టలేరు: మహేశ్వర్ రెడ్డి హెచ్చరిక




**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

## టోక్యోలో తెలంగాణ నర్సులతో మంత్రి వివేక్ వెంకటస్వామి భేటీ

**టోక్యో, వెలుతురు ఆగస్టు 31:**

జపాన్‌లో పనిచేస్తున్న తెలంగాణ నర్సులతో శక్తి మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి భేటీ అయ్యారు. టామ్‌కామ్ (TOMCOM) బృందంతో కలిసి టోక్యో వెళ్లిన మంత్రి.. జపాన్‌లో నర్సుల పని అనుభవాలు, ఉద్యోగ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. రెండేళ్ల క్రితం టామ్‌కామ్ ద్వారా జపాన్‌కు వెళ్లిన తొలి బ్యాచ్‌కు చెందిన నర్సులు.. తమ పని వాతావరణం, ఉద్యోగంపై ఈ సందర్భంగా సంతృప్తి వ్యక్తం చేశారు. తొలి బ్యాచ్‌లో వెళ్లిన వారంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం 30 మంది తెలంగాణ నర్సులు జపాన్‌లో పనిచేస్తున్నారని, జపనీస్ భాష నేర్చుకున్న వారికి జపాన్‌లో మరింత భారీగా ఉపాధి అవకా శాలు ఉన్నాయని వారు చెప్పారు. జపాన్ భాష నేర్చుకున్న నర్సులకు అక్కడ భారీగా ఉద్యోగ అవకాశాలు



ఉన్నాయని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం.. జర్మన్, జపాన్ భాషల్లో శిక్షణ అందిస్తూ రాష్ట్ర యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. టామ్‌కామ్ ఆధ్వర్యంలో విదేశీ భాషల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు, శిక్షణ పొందిన వారికి విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ బీజేపీ అహంకార, నిరంకుశ వైఖరికి నిదర్శనం

- దళితులపై వివక్ష, అంటరానితనాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా...? -మంత్రి పొన్నం ప్రభాకర్

**వెలుతురు హుస్నాబాద్ ఆగస్టు 31:**

దళితులపై జరుగుతున్న వివక్ష, అంట రానితనానికి వ్యతిరేకంగా గళం విని పించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బీజేపీ అహంకార, నిరంకుశ వైఖరికి నిద ర్శనమని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా



ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎదు ర్కొన్న అవమా నకర పరిస్థితులపై రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే, సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ప్రశ్నిం చిన రాహుల్ గాంధీ పైనే కేసులు నమో దు చేయడం దురదృష్టకరమని మంత్రి అన్నారు.

## సెమీ కండక్టర్ తయారీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

- 'తెలంగాణ – జర్మనీ' లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు సహకరించండి
- జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**



సెమీ కండక్టర్ తయారీ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా జర్మనీ కంపెనీలను ప్రోత్సహించాలని జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్(జీఐబీఏ) ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.

## సెమీ కండక్టర్ తయారీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

రాష్ట్రాన్ని సెమీ కండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. కెల్‌స్టర్‌బాక్ నగర మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలో జీఐబీఏ ప్రతినిధులు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్స్, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటోమొబైల్, ఆటోమేషన్ తదితర రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, అనుకూలతలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, పెట్టుబడి ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాల్లో పూర్తి సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. జర్మనీ కంపెనీల అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రెసిషన్ ఇంజినీరింగ్, అడ్వాన్స్డ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ సామర్థ్యాలను తెలంగాణలోని టాలెంట్ పూల్, ఇండస్ట్రీ ఎకోసిస్టమ్‌తో అనుసంధానం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు జర్మనీ, యూరప్ మార్కెట్లకు సులభంగా చేరేలా ప్రత్యేక లాజిస్టిక్ కారిడార్ ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7,8,9 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026'పై జర్మనీ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీఐబీఏ ఛైర్మన్ సెల్వకుమార్ పెరియసామి, సీఈవో నిర్మల్ రామన్ కన్నయ్యన్, ఇన్నోవేషన్ హబ్ రైన్‌మెయిన్ సీఈవో స్టెఫాన్ విట్‌కిండ్ట్, ఎఫ్‌టీసీసీఐ ప్రతినిధులు కేకే మహేశ్వరి, శ్రీనివాస్ గరిమెళ్ల, వినోద్ కుమార్ అగర్వాల్, లోకేష్ ఫతేపురియా తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ బీజేపీ అహంకార, నిరంకుశ వైఖరికి నిదర్శనం

అన్యాయాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడం ద్వారా అంటరానితనం, కుల వివక్ష ను నిర్మూలించలేరని స్పష్టం చేశారు. బాధితు ల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం, అన్యాయాన్ని ప్ర శ్నించిన వారినే నిందితులుగా చిత్రీకరించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.అంటరానితనాన్ని రాజ్యాంగం ద్వారా నిర్మూలించడం నుంచి ఎస్సీ, ఎస్టీలపై అఘాయిత్యాలను నిరోధించేందుకు ప్రత్యేక చట్టాల రూపకల్పన వరకు సామాజిక న్యా యం కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా పోరా టం చేసిందని మంత్రి పేర్కొన్నారు.దళితులపై వివక్ష ను నిర్మూలించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న నిర్దిష్ట చర్యలు ఏమిటో దేశ ప్రజలకు సమా ధానం చెప్పా లని డిమాండ్ చేశారు. అలాగే అంటరానితనం ని ర్మూలన కోసం ఆర్ ఎస్ ఎస్ చేపట్టిన ఉద్య మాలు, చేసిన పోరాటాలు ఏమి టో కూడా ప్రజలకు వివరించాలని అన్నారు.. ద ళితుల హక్కులు, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటి కీ అండగా నిలుస్తుందని, కుల వివక్ష, అంటరాని తనం, కంగా తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

## తుక్కుగూడలో నర్స్ శిరీష హత్యపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి

- **బాధిత కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి సీతక్క**

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన నర్స్ శిరీష దారుణ హత్యకు గురైన ఘటనపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విధులు నిర్వహిస్తున్న శిరీష ప్రాణాలను దారుణంగా బలిగొన్న ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన విషయం తెలిసిన వెంటనే స్థానిక పోలీసు అధికారులు, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి హత్యకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు మంత్రికి తెలిపారు.అనంతరం డీజీపీ సీవీ ఆనంద్‌తో ఫోన్‌లో మాట్లాడిన సీతక్క ఘటనపై సమగ్రంగా, ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని కోరారు. విచారణను ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేసి, బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తన కుటుంబానికి అండగా నిలవాల్సిన వయసులో స్వశక్తితో నిలబడి సేవా రంగంలో పనిచేస్తున్న ఓ యువతి ఇలా దారుణంగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని సీతక్క పేర్కొన్నారు. మహిళలపై ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.శిరీష కుటుంబ సభ్యులకు మంత్రి సీతక్క ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## రాష్ట్రంలో 'గుండా రాజ్యం' నడుస్తోంది

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి హేయమైన చర్య. రాష్ట్రంలో 'గుండా రాజ్యం' నడుస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడి రాష్ట్రంలో నెలకొన్న అరాచకానికి, 'గుండా రాజ్యానికి' ప్రత్యక్ష నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసనలు తెలపడానికి ఒక పద్ధతి ఉంటుందని, కానీ ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా జాతీయ పార్టీ కార్యాలయంపై భౌతిక దాడులకు దిగడం పిరికిపంద చర్య అని మండిపడ్డారు.ఇలాంటి భౌతిక దాడుల ద్వారా భారతీయ జనతా పార్టీని భయపెట్టాలని చూడటం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. ఆఫీసులపై దాడులు చేసినంత మాత్రాన బీజేపీ నాయకులు కానీ, కార్యకర్తలు కానీ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. బీజేపీ నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తోందని, ఆ గొంతును నొక్కడానికే ఇలాంటి కుట్రపూరిత దాడులను ప్రోత్సహిస్తున్నారని, భవిష్యత్తులో తమ ప్రజా పోరాటం మరింత ఉధృతం అవుతుందని ఆయన హెచ్చరించారు.రాష్ట్రంలో పూర్తి స్థాయి హోంమంత్రి లేకపోవడం వల్లే ఇంటెలిజెన్స్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఒక జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయంపై దాడి జరిగే వరకు పోలీసు యంత్రాంగం ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఇతర పార్టీల నాయకులు, కార్యాలయాలపై దాడులు చేయించే సంస్కృతికి రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే బాధ్యత వహించి సమాధానం చెప్పాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. . జార్ఖండ్ లో యువతపై దాడి చేసినా, తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేసిన అంశం మీకు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇవన్నీ కేవలం కాంగ్రెస్ పాలనా వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించే రాజకీయాలకు (డైవర్ట్ పాలిటిక్స్ కు) నిదర్శనమని పేర్కొన్నారు.

## అగ్రిస్టాక్ అమలులో తెలంగాణకు కేంద్రం మరో ప్రోత్సాహకం - మంత్రి తుమ్మల

అగ్రిస్టాక్ ఆధారిత డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ అమలులో తెలంగాణ రాష్ట్రం మరో కీలక మైలురాయిని సాధించింది. రైతులకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు చేపట్టిన అగ్రిస్టాక్ ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థ అమలులో తొలి మైలురాయిని పూర్తి చేసినందుకు తెలంగాణకు రూ.175 కోట్ల ప్రోత్సాహక నిధులు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ 31.08.2026న జారీ చేసిన లేఖలో తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనను పరిశీలించి, రాష్ట్రం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలను పూర్తి చేసిందని పేర్కొంది. దీంతో SASCI 2026-27లో భాగంగా రూ.175 కోట్ల ప్రోత్సాహకానికి తెలంగాణ అర్హత సాధించినట్లు కేంద్రం స్పష్టం చేసింది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలోని కింద ఈ ప్రోత్సాహకం అందనుంది. ఈ విభాగంలో మొత్తం రూ.13,000 కోట్లు కేటాయించగా,కోసం రూ.10,000 కోట్లు కేటాయించారు. అందులో ఆధారిత ఎరువుల పంపిణీ వ్యవస్థ కోసం రూ.5,000 కోట్లు ప్రత్యేకంగా కేటాయించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఫార్మర్ రిజిస్ట్రీని విజయవంతంగా పూర్తి చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం రూ.424 కోట్ల ప్రోత్సాహకాన్ని మంజూరు చేసింది. అగ్రిస్టాక్ ద్వారా రైతుల వివరాలు, భూమి, పంటలు, ఎరువుల పంపిణీ తదితర అంశాలను డిజిటల్‌గా అనుసంధానం చేయడం ద్వారా నిజమైన రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మరింత పారదర్శకంగా, వేగంగా అందించేందుకు అవకాశం కలుగుతుంది. ఎరువుల పంపిణీలో కూడా మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ, పారదర్శకత సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల అన్నారు.డిజిటల్ వ్యవసాయంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం నుంచి వరుసగా లభిస్తున్న ప్రోత్సాహకాలు తెలంగాణ సాధిస్తున్న పురోగతికి మరో నిదర్శనమని మంత్రి తుమ్మల అన్నారు.

## మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఎంత వేగంగా జనాభా పెరుగుతుందో, అంత వేగంగా మౌలిక వసతులను పెంచుకోలేకపోతున్నాం..
- హైదరాబాద్, తెలంగాణను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నాం..
- తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ అని విభజించాం..
- క్యూర్‌లో సర్వీస్ సెక్టార్, ప్యూర్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్, రేర్‌లో అగ్రికల్చర్ సెక్టార్‌ను అభివృద్ధి చేస్తున్నాం..
- అంబర్‌పేట నియోజకవర్గం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోంది..
- ఈ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలు లేవు..
- మూసీ మురికి ఒక వైపు, వరదలు మరో వైపు అంబర్‌పేటను ఇబ్బందిపెడుతున్నాయి..
- చిన్న వర్షం వచ్చినా మూసారాంబాగ్ బ్రిడ్జిపై వరద వచ్చేది.. అనేక మంది ప్రాణాలు పోయాయి..
- పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు ఎందుకు బ్రిడ్జి కట్టలేదు..?
- రెండేళ్లలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించుకున్నాం..
- ప్రతి పేదవాడికి డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పారు.. పదేళ్లలో అంబర్‌పేటలో ఇళ్లు కట్టించి ఇచ్చారా..?
- పదేళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తే ప్రతి పేదవాడికి ఇల్లు వచ్చేది..
- కట్టిన డబుల్ బెడ్రూం ఇళ్లను దళారులకు ఇచ్చారు.. పేదలకు కాదు..
- ఎక్కడి వారికి అక్కడే ఇళ్లు కట్టి ఇస్తే ప్రయోజనం ఉంటుంది..
- అంబర్‌పేటలో పదెకరాల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నాం..
- బతుకమ్మ కుంటను చెరపట్టింది ఎవరు..?
- ఏ నాయకుడు వస్తే హెలికాప్టర్‌లో పూలు చల్లి బతుకమ్మ కుంటను చెరపట్టింది ఎవరో అందరికీ తెలుసు..
- బతుకమ్మ కుంటను పునరుద్ధరించాం.. ఎండాకాలంలో కూడా నీళ్లు ఊరాయి..
- బతుకమ్మ కుంటకు వచ్చి విమలక్క పాటలు పాడింది..
- ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే ఆయన బతుకమ్మ కుంటను ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాడు..
- ఆయనకు ఎవరు మద్దతు ఇస్తున్నారో ఆలోచించాలి..
- బతుకమ్మ కుంటను పునరుద్ధరించి మీకే అప్పగించాం..
- హైడ్రాను తెచ్చానని నాపై ఆరోపణలు చేసి నిందిస్తున్నారు..
- ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తున్నది ఎవరో ప్రజలు ఆలోచించాలి..
- పీసీసీ అధ్యక్షుడిగా రాష్ట్రమంతా తిరిగినప్పుడు ప్రతి ఒక్కరు ఆశీర్వదిస్తే ఇందిరమ్మ రాజ్యం ఏర్పడింది..
- ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 1000 రోజులు పూర్తి చేసుకున్నాం..
- ప్రజా పాలన వచ్చి ఇప్పటికి 1000 రోజులైంది..
- 1000 రోజుల ప్రజా పాలనపై మేం కార్యాచరణ తీసుకున్నాం.. నిరసన తెలుపుతామని కొందరు బయలుదేరారు..
- పదేళ్లు తెలంగాణను నడిపించిన వాళ్లు, కబళించిన వాళ్లు ఇప్పుడు నిరసనలు తెలుపుతామంటున్నారు..
- 2023 డిసెంబర్ 7న ప్రమాణ స్వీకారం చేసి సెక్రటేరియట్‌కు వెళ్లి సమీక్ష చేస్తే 11 లక్షల మంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని చెప్పారు..
- ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని చెప్పారు..
- 16 వేల కోట్ల మిగులుతో కాంగ్రెస్ పార్టీ కేసీఆర్‌కు తెలంగాణను అప్పగించింది..
- ఏడాదికి 6,500 కోట్లు వడ్డీ కింద చెల్లిస్తే సరిపోయేది..
- తొమ్మిదిన్నర ఏళ్లలో ఒకే ఒక కుటుంబం 8 లక్షల 11 వేల కోట్ల అప్పుల్లో తెలంగాణను నిండా ముంచింది..
- జీతాలు, పింఛన్లు ఇవ్వలేని స్థితికి తీసుకువచ్చింది..
- 60 ఏళ్లలో 16 మంది ముఖ్యమంత్రులు 70 వేల కోట్ల అప్పు చేస్తే కేసీఆర్ ఒక్కడే తొమ్మిదిన్నర ఏళ్లలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేశాడు..
- నెలకు 7,500 కోట్ల అసలు, మిత్తి చెల్లించాల్సి వస్తోంది..
- ఏడాదికి 85 వేల కోట్ల అసలు, మిత్తి చెల్లించే పరిస్థితుల్లోకి నెట్టారు..
- ప్రభుత్వ ఉద్యోగ సంఘాల సమస్యలను నేను అర్థం చేసుకుంటా..
- 32 నెలల్లో ఎప్పుడైనా 1వ తేదీన జీతాలు ఇవ్వకుండా ఆపామా..?
- ఉద్యోగులు ఆలోచించాలి..తుఫాన్ వచ్చినా, కరువు వచ్చినా ఒకటో తేదీనే జీతాలు వేశాం..
- ఏ బ్యాంకులు నమ్మడం లేదని ఉద్యోగులు నా దగ్గరకు వచ్చారు..
- ఆనాడు ఎలా ఉంది.. ఈనాడు ఎలా ఉందో ఉద్యోగులు ఆలోచించాలి..
- ఐదున్నర లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఐదో తేదీనే జీతాలు ఇస్తున్నాం..
- గతంలో ఆరు నెలలకొకసారి జీతాలు ఇచ్చేవాళ్లం.. కానీ ఐదో తేదీనే జీతాలు ఇస్తున్నాం..
- 61 ఏళ్లకు ఉద్యోగ వయోపరిమితి పెంచడంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ మా ప్రభుత్వంపై పడ్డాయి..
- 8 వేల కోట్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు కేసీఆర్ పెట్టిపోయాడు..
- రెండు నెలల్లో 6 వేల కోట్ల రిటైర్మెంట్ బకాయిలు విడుదల చేశాం..
- ఉద్యోగులు, వాళ్ల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధరించాం..
- కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే 60 మంది చనిపోతే కనీసం కన్నీరు కార్చలేదు..
- ఆర్టీసీ కార్మిక గౌరవ అధ్యక్షుడిగా ఉన్న హరీష్ రావు బయటకు రాలేదు..
- ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం..
- 32 నెలల్లో 11 వేల కోట్ల రూపాయలను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించింది..
- అమ్మవారి ఇంటికి పోయినా, అమ్మోరు దర్శనానికి వెళ్లినా ఒక పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదు..
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం..
- విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు తీసుకెళ్తున్నా..
- 25 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నాం, మధ్యాహ్న భోజనం పెడుతున్నాం..
- ప్రభుత్వ స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు పెట్టే పరిస్థితి వచ్చింది..
- ప్రభుత్వ స్కూళ్లలో లక్ష అడ్మిషన్లు పెరిగాయి..
- 28వ స్థానంలో ఉన్న తెలంగాణను 18వ స్థానానికి తీసుకువచ్చాం..
- 10 ఏళ్లలో గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 నియామకాలు చేపట్టలేదు..
- నోటిఫికేషన్లు ఇవ్వాలి, ప్రశ్నాపత్రాలు ముద్రించి లీక్ చేయాలి.. ఇదే గత ప్రభుత్వ విధానం..
- 1000 రోజుల పాలనలో 72 వేల ఉద్యోగాల భర్తీ చేశాం..
- ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం..
- స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేశాం..
- 1.70 లక్షల కోట్ల రూపాయలను 1000 రోజుల్లో రైతుల కోసం ఖర్చు చేశాం..
- కేసీఆర్ వరి వేసుకుంటే ఉరేనని అన్నాడు..
- 20,617 కోట్ల రూపాయలను రైతు రుణమాఫీ చేశాం..
- 30 వేల కోట్ల రూపాయలను ఉచిత రైతు విద్యుత్ కోసం ఖర్చు చేశాం..
- తెలంగాణలో అప్పులు లేని రైతులు ఉన్నారని నీతి ఆయోగ్ చెప్పింది..
- కోహెడలో అంతర్జాతీయ స్థాయి కొత్త పండ్ల మార్కెట్‌ను నిర్మిస్తున్నాం..
- కేసీఆర్ ఇచ్చిన బతుకమ్మ చీర కట్టుకుని మహిళలు ఏనాడైనా బయటకు వచ్చారా..?
- పిట్టలను బెదిరించడానికి ఆ నాడు చీరలు కట్టారు..
- కమిషన్లకు కక్కుర్తిపడి ఆడబిడ్డలకు నాసిరకం చీరలు ఇచ్చారు..
- కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు ఇచ్చాం..
- ఆడబిడ్డలు నన్ను ఆశీర్వదిస్తున్నారు..
- మీ బతుకులు బతుకమ్మ చీరల్లో ఉన్నాయి.. మా గొప్పలు ఇందిరమ్మ చీరల్లో ఉన్నాయి..
- మీ బతుకులు చెడా.. నిరసన కార్యక్రమాలు చేస్తారా..?
- 2,100 కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ కింద బ్యాంకులకు చెల్లించాం..
- మహిళా సంఘాలకు 1,000 బస్సులు కొనిచ్చి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చేలా చేశాం..
- బస్సులకు యజమానులుగా మా ఆడబిడ్డలను చేశాను..
- ఆడబిడ్డలకు ప్రభుత్వ భూములు ఇచ్చి పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయిస్తున్నాం..
- హైటెక్ సిటీ పక్కన మహిళా సంఘాలకు 1,000 కోట్ల విలువైన మూడున్నర ఎకరాల్లో వాళ్ల ఉత్పత్తుల విక్రయాల కోసం ఇందిరా మహిళా శక్తి స్టాల్స్ ఏర్పాటు చేశాం..
- మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను అమెజాన్‌లో అమ్ముతున్నారు..

## జాతీయ జలశక్తి సదస్సులో తెలంగాణ సమగ్ర జలభద్రత నమూనా

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 31:**

దేశవ్యాప్తంగా సుస్థిర జలవనరుల నిర్వహణకు సమన్వయంతో కూడిన కార్యాచరణ రూపొందించే లక్ష్యంతో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1, 2 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సులో తెలంగాణ తన ★సమగ్ర జలభద్రత నమూనా ను దేశం ముందుంచనుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.సెప్టెంబర్ 1, 2 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న ఈ జాతీయ సదస్సు నేపథ్యంలో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతీయ సదస్సులో తెలంగాణ తరపున సమర్పించనున్న ప్రజెంటేషన్‌లో పొందుపరచాల్సిన అంశాలు, రాష్ట్రంలో అమలవుతున్న జలసంరక్షణ కార్యక్రమా లు, గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ, జలవనరుల జియోట్యాగింగ్, భూగర్భజలాల పర్యవేక్షణతో పాటు దేశవ్యాప్తంగా అనుసరించదగిన సమగ్ర జలభద్రత విధానంపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. దేశ జలభద్రతకు సంబంధించిన కీలక సవాళ్లపై కేంద్రం, రాష్ట్రాలు ఒకే వేదికపై చర్చించి భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయనున్న నేపథ్యంలో ఈ సదస్సుకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని మంత్రి పేర్కొన్నారు. జలవనరుల సంరక్షణ నుంచి ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరా వరకు వివిధ అంశాల్లోన్ కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం సాధిస్తూ, నిర్దిష్ట కాలపరిమితితో కూడిన జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఈ సదస్సు దోహదపడుతుందని తెలిపారు.

## చేయూత పెన్షన్ దరఖాస్తులకు మరో 15 రోజుల గడువు పెంపు

చేయూత సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ప్రభుత్వం మరో 15 రోజుల పాటు పొడిగించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరిముఖ్యంగా హైదరాబాదులో కొనసాగుతున్న సర్ ప్రత్యేక ప్రక్రియ కారణం గా పలువురు అర్హులు నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించలేకపోతున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ముఖ్యంగా దివ్యాంగులు తమకు మరికొంత సమయం ఇవ్వాలని మంత్రి సీతక్కను కోరారు. ఈ విజ్ఞప్తులను సానుకూలంగా పరిగణించిన మంత్రి సీతక్క, అర్హులైన ఒక్కరూ కూడా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశా న్ని కోల్పోకూడదని అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువును మరో 15 రోజుల పాటు పెంచుతూ serp ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఇతర అర్హత కలిగిన పేద కుటుంబాల వారు సెప్టెంబర్ 15 వరకు తమ దరఖాస్తులను సమర్పించుకునే అవకాశం లభించింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, సామాజిక భద్రతా పెన్షన్లు పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న భరోసా అని అన్నారు. అర్హత ఉన్న ఒక్క పేదవాడు, దివ్యాంగుడు సమాచారం లేకనో, ఇతర కారణాల వల్లనో ప్రభుత్వ సంక్షేమ పథకానికి దూరం కాకూడదన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.దివ్యాంగులు తమ సమస్యలను, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని, వారి అభ్యర్థనను మానవీయ కోణంలో పరిశీలించి గడువు పెంచామని తెలిపారు. ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. చేయూత పెన్షన్ల విషయంలో ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి తెలిపారు. నిజమైన అర్హులను గుర్తించి వారికి సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గడువు పెంపును దృష్టిలో పెట్టుకు ని సంబంధిత అధికారులు, సిబ్బంది దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో ప్రజలకు పూర్తి సహకారం అందించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ముఖ్యంగా దివ్యాంగులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు.సెప్టెంబర్ 15ను తుది అవకాశంగా భావించి, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన ప్రతి ఒక్కరూ చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

# టాక్సిక్'పై రాజాసింగ్ విమర్శలు.. యష్‌కు కీలక సూచనలు

**హైదరాబాద్, వెలుతురు, ఆగస్టు 31:**
'టాక్సిక్' సినిమాపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమాలో అశ్లీలత ఎక్కువగా ఉందని ఆయన విమర్శించారు. స్నేహితులతో కలిసి సినిమాకు వెళ్లిన తాను, కొన్ని అభ్యంతరకర సన్నివేశాలను చూసిన అనంతరం మధ్యలోనే థియేటర్ నుంచి బయటకు వచ్చానని తెలిపారు.సినిమా కేవలం వినోదానికే పరిమితం కాకుండా సమాజానికి ఏదో ఒక మంచి సందేశాన్ని అందించేలా ఉండాలని రాజాసింగ్ అభిప్రాయపడ్డారు. అయితే 'టాక్సిక్' సినిమాలో డ్రగ్స్, హత్యలు, మహిళలను అసభ్యకరంగా చూపించే సన్నివేశాలు మినహా సమాజానికి ఉపయోగపడే సందేశం పెద్దగా కనిపించలేదని పేర్కొన్నారు.

### 'ఇరుముడి'లో మంచి సందేశం

ఇతర సినిమాలను ఉదాహరణగా ప్రస్తావించిన రాజాసింగ్ ప్రముఖ నటుడు రవితేజ నటించిన 'ఇరుముడి' సినిమాలో మంచి సందేశం ఉందని అన్నారు. దైవ సంబంధమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే సినిమాలు ప్రేక్షకులపై సానుకూల ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.

### 'ఛావా'లో ధార్మిక విలువలకు ప్రాధాన్యం

'ఛావా' సినిమాను కూడా రాజాసింగ్ ప్రస్తావించారు. హిందూ ధర్మానికి సంబంధించిన పలు అంశాలను సినిమాలో చూపించారని, ధార్మిక విలువలను కాపాడే విధంగా కథను తెరకెక్కించారని అన్నారు.




**యష్‌కు రాజాసింగ్ సూచనలు**

'టాక్సిక్' చిత్రంలో నటించిన హీరో యష్‌కు రాజాసింగ్ పలు సూచనలు చేశారు. ఇలాంటి సినిమాల్లో నటించడం వల్ల భవిష్యత్తులో చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని, ఇకపై కథలను ఎంపిక చేసుకునే విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.సినీ హీరోలకు భారీ సంఖ్యలో అభిమానులు ఉన్నందున తమ సినిమాలు సమాజంపై ఎలాంటి ప్రభావం చూపుతాయనే అంశాన్ని కూడా వారు పరిగణన లోకి తీసుకోవాలని రాజాసింగ్ కోరారు. 'టాక్సిక్' సినిమాపై రాజాసింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.

# TGCHE–TJHEకు అంతర్జాతీయ గుర్తింపు..

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**
ఉన్నత విద్యలో మరో ముందడుగు తెలంగాణ ఉన్నత విద్యను అంతర్జాతీయ వేదికపై మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ఉన్నత విద్యామండలి (TGCHE) మరో కీలక ముందడుగు వేసింది. మండలి ప్రతిష్ఠాత్మకంగా ప్రచురిస్తున్న ★తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (TJHE)★కు ప్రింట్ ISSN 3139 292X లభించింది. ఇప్పటికే ఉన్న ఈ–ISSN 3108 0693కు ఇది అదనంగా నమోదైంది. ISSN ఇంటర్నేషనల్ సెంటర్ ప్రింట్ ISSNను అధికారికంగా ధృవీకరించడంతో, జర్నల్‌కు సంబంధించిన ప్రింట్, ఆన్‌లైన్ సంచికలు రెండూ అంతర్జాతీయ ISSN నెట్‌వర్క్‌లో అధికారికంగా నమోదయ్యాయి. అంతర్జాతీయ పీర్–రివ్యూడ్ ద్వైవార్షిక జర్నల్‌గా TJHE ఏడాదిన్నర కాలంగా నిరంతరంగా ప్రచురితమవుతోంది. ఇప్పటివరకు వెలువడిన మూడు సంచికల్లో టెక్నాలజీ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఇంటర్నేషనలైజేషన్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, యూనివర్సిటీస్ ఇన్ ది ట్వంటీ–ఫస్ట్ సెంచరీ: రిన్యువల్, రిఫార్మ్స్ అండ్ రోడ్‌మ్యాప్స్ వంటి కీలక అంశాలను చర్చించింది. రాబోయే సంచికలో ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యారంగాన్ని వేగంగా మారుస్తున్న "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్" అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించనుంది. ప్రింట్ ISSN లభించడంతో TJHE అంతర్జాతీయ గుర్తింపు, ప్రాచుర్యానికి మరింత ఊతం లభించింది. యునెస్కో మద్దతుతో నిర్వహించబడుతున్న గ్లోబల్ ఓపెన్ యాక్సెస్ అగ్రిగేషన్ సర్వీస్ ★ROAD (Directory of Open Access Scholarly Resources)★లో TJHE చోటు సంపాదించింది. అలాగే Google Scholar, ResearchGate, Academia.edu వంటి అకడమిక్ వేదికల్లో జర్నల్ అందుబాటులో ఉండగా, Index Copernicus వంటి అంతర్జాతీయ ఇండెక్సింగ్ సేవల్లోనూ నమోదైంది. భవిష్యత్తులో Scopus, Web of Science వంటి ప్రముఖ అంతర్జాతీయ అబ్‌స్ట్రాక్టింగ్, సైటేషన్ డేటాబేస్‌లలో చోటు సంపాదించే దిశగా TGCHE చర్యలు కొనసాగిస్తోంది. అధ్యాపకులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ఉన్నత విద్యారంగ నిపుణులు తమ పరిశోధనలు, ఆలోచనలు, విధానపరమైన అభిప్రాయాలను పంచుకునే వేదికగా TJHE రూపుదిద్దుకుంటోంది. నాణ్యత, పరిశోధన, ఆవిష్కరణలు, అంతర్జాతీయ అనుసంధానానికి ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ ఉన్నత విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయి విద్యా చర్చల్లో భాగస్వామిగా నిలబెట్టే దిశగా TGCHE చేపడుతున్న కృషిలో TJHE ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తోంది.

**Prof. వి. బాలకిష్ట రెడ్డి**
**చైర్మన్, TGCHE & Editor-in-Chief (TJHE)**

# మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఘనంగా వనమహోత్సవం

- **ఇంటికో పండ్ల మొక్క.. ఆరోగ్యానికి బంగారు బాట**
- **మొక్కలు నాటడమే కాదు.. వాటిని బతికించి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దాలి**
- **పచ్చదనం–జల సంరక్షణతోనే సస్యశ్యామల తెలంగాణ మంత్రి సీతక్క**

**కేసముద్రం వెలుతురు ఆగస్టు 31:**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రామచంద్ర నాయక్, కేఆర్ నాగరాజులతో కలిసి మంత్రి సీతక్క స్వయంగా మొక్కను నాటి వనమహోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇంటి ఆవరణలో నాటుకునేందుకు పండ్ల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడు తూ, చెట్టు అంటే కేవలం పచ్చదనం మాత్రమే కాదని, అది జీవం, స్వచ్ఛమైన గాలి, నీడ, ఆరోగ్యం అని అన్నారు. ఈరోజు నాటే చిన్న మొక్క రేపటి తరాలకు పెద్ద భరోసా పేర్కొన్నారు.ఈ ఏడాది వనమహోత్సవంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో 6.18 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే లక్ష్యం లో దాదాపు 91 శాతం మొక్కలు నాటడం పూర్తయిందని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. అయితే మొక్కలు నాటడంతోనే బాధ్యత పూర్తికాదని, నాటిన ప్రతి మొక్క బతకాలని, ఎదగాలని, పెద్ద చెట్టుగా మారాలని మంత్రి సీతక్క అన్నారు. అప్పుడే వనమహోత్సవం నిజమైన అర్థంలో విజయవంతమవుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా ఈసారి ఇంటి ఆవరణల్లో నాటుకునేందుకు పండ్ల మొక్కల పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.75 కోట్ల పండ్ల మొక్కలను ఇంటింటికీ అందించాలనే లక్ష్యంతో నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేసి గ్రామాలకు చేర వేస్తున్నామని చెప్పారు.ప్రతి కుటుంబం తమకు నచ్చిన పండ్ల మొక్కను తీసుకెళ్లి ఇంటి ఆవరణలో నాటాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. మొక్కకు నీళ్లు పోసి, పిల్లలను చూసుకున్నట్లే సంరక్షించి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు బాధ్యత తీసుకోవాలని కోరారు."ఇంటికో పండ్ల మొక్క.. ఆరోగ్యానికి బంగారు బాట" అనే సందేశాన్ని ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.ప్రతి ఇంట్లో ఒక పండ్ల చెట్టు ఉంటే అది కేవలం పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా కుటుంబ ఆరోగ్యానికి కూడా అండగా నిలుస్తుందని అన్నారు. జామ, ఉసిరి, మామిడి, సీతాఫలం, మునగ వంటి మొక్కలు ఇంటి ఆవరణలో పెరిగితే పిల్లలకు సహజసిద్ధమైన పోషకాహారం అందుతుందని వివరించారు.నేటి మారుతున్న జీవన శైలిలో ఆహారపు అలవాట్లు కూడా మారిపోతున్నాయని, పిల్లల్లో పోషకాహార లోపం రాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఇంటి ఆవరణలో పండ్ల మొక్కలు పెంచే కార్యక్రమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.పండ్ల కోసం ఎప్పుడూ మార్కెట్ వైపు చూడాల్సిన పరిస్థితి కాకుండా, మన ఇంటి ఆవరణ నుంచే కొంత పోషకాహారం అందే పరిస్థితి రావాలని మంత్రి ఆకాంక్షించారు. ఒక చిన్న పండ్ల మొక్క రేపు మన పిల్లల ఆరోగ్యానికి పెద్ద అండగా మారుతుందని చెప్పారు.ప్రభుత్వం మొక్కలను అందిస్తుందని, కానీ వాటిని నాటడం, సంరక్షించడం ప్రజలందరి బాధ్యత అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. పంపిణీ చేసిన మొక్కలు ఇంటి వద్దే ఉండిపోకుండా ప్రతి మొక్క మట్టిలో నాటాలని, ప్రతి మొక్క బతికేలా చూడాలని కోరారు.మనం ఒకప్పుడు చూసిన వాతావరణ పరిస్థితులు ఇప్పుడు మారిపోతున్నాయని మంత్రి సీతక్క అన్నారు. రుతువుల గమనం మారుతోందని, ఎప్పుడు వర్షం వస్తుందో, ఎంత వర్షం పడుతుందో అంచనా వేయడం కూడా కష్టంగా మారుతోందని పేర్కొన్నారు.ఈ మార్పులను ముందుగానే గుర్తించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికలు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో ఏప్రిల్ నెల నుంచే మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. వర్షాకాలం కోసం ఎదురు చూడకుండా ముందుగానే కార్యాచరణ రూపొందించామని, ఉపాధి హామీ పనుల ద్వారా మొక్కల పెంపకం, చెక్‌డ్యాంల నిర్మాణం, నీటి సంరక్షణ పనులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.చెట్లు పెరగాలంటే నీరు కావాలని, నీరు నిలవాలంటే ప్రకృతిని కాపాడాలని మంత్రి అన్నారు. అందుకే ఒకవైపు మొక్కలు నాటుతూ, మరోవైపు చెక్‌డ్యాంలు, నీటి సంరక్షణ పనులు చేపడుతున్నామని తెలిపారు.ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట అనే లక్ష్యంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పనిచేస్తోందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతి రైతు, ప్రతి గ్రామం స్వయంగా సమృద్ధిగా మారాలన్నదే ప్రభుత్వ



లక్ష్యమన్నారు. పచ్చదనం, జల సంరక్షణ రెండూ కలిసి సాగినప్పుడే గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. మొక్క నాటడం ఒక రోజు కార్యక్రమం కాదని, అది భవిష్యత్ తరాల కోసం చేసే గొప్ప పెట్టుబడి అని పేర్కొన్నారు.ఈ రోజు మనం నాటే చెట్టు రేపు మన పిల్లలకు నీడనిస్తుందని, పండ్లను ఇస్తుందని, స్వచ్ఛమైన గాలిని అందిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. అందుకే ప్రతి ఇంట్లో మొక్క ఉండాలని, ముఖ్యంగా కనీసం ఒక పండ్ల మొక్కను తప్పనిసరిగా పెంచాలని పిలుపునిచ్చారు .రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి వనమహోత్సవాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని కోరారు.మనకు ఇచ్చిన ప్రతి మొక్కను నాటుదాం.. నాటిన ప్రతి మొక్కను కాపాడుదాం.. ప్రతి ఇంటి ఆవరణను పచ్చగా మార్చుదాం.. ప్రతి ఇంట్లో ఒక పండ్ల మొక్కను పెంచుదాం.. పచ్చని తెలంగాణతో పాటు ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అవుదాం అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి శాఖ స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి , స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారు లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్య రహిత ఇంధన కార్యాచరణ వేగం పెంచాలి



- **బీఆర్ఈ సమ్మిట్-2026' రోడ్‌షో హైదరాబాద్ చేరిన నేపథ్యంలో ప్రభుత్వం పిలుపు**
- **న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నవంబరు 2 నుంచి 5 వరకు 'భారత పునరుత్పాదక ఇంధన సదస్సు-ప్రదర్శన' (బీఆర్ఈ)**
- **ఈ సన్నాహకాల్లో భాగంగా కాలుష్య రహిత ఇంధన రంగ భాగస్వాములను ఒక వేదికపైకి తెస్తూ జాతీయ స్థాయిలో మూడోదిగా హైదరాబాద్ రోడ్‌షో**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 31, :**

జాతీయ స్థాయిలో అత్యంత భారీదైనా "భారత పునరుత్పాదక ఇంధన సమ్మిట్ అండ్ ఎక్స్‌పో–2026" (బీఆర్ఈ సమ్మిట్)లో భాగంగా తొలి రెండో రోడ్‌షోలను జైపూర్, ముంబయి నగరాల్లో నిర్వహించారు. ఈ ప్రాంతీయ రోడ్‌షోల పరంపర ఉత్తేజాన్ని హైదరాబాద్‌లో కొనసాగిస్తూ ప్రభుత్వ, పారిశ్రామిక, పునరుత్పాదక ఇంధన రంగ ప్రముఖులు సోమవారం రోజున హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. దేశం 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యం సాధించాలనే లక్ష్యం దిశగా భారత్ శరవేగంగా పురోగమిస్తున్న తరుణంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర శక్తియుత కాలుష్య రహిత ఇంధనావరణ వ్యవస్థను జాతీయ స్థాయిలో ప్రస్ఫుటం చేసింది. అంతేకాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల విభిన్న కాలుష్య రహిత ఇంధన సామర్థ్యం, పెట్టుబడి అవకాశాలను కూడా వెల్లడించింది. పునరుత్పాదక ఇంధన విస్తరణ, సాంకేతికత, తయారీ, పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు–పెట్టుబడులు తదితర రంగాల రీత్యా జాతీయ ఇంధన రూపాంతరీకరణలో దక్షిణాదిలోని ఈ మూడు రాష్ట్రాలకూ కీలక, పరస్పర పూరక సామర్థ్యం ఉంది. ప్రగతిశీల విధానాలు, పెరుగుతున్న ఇంధన ప్రాజెక్టుల సంఖ్య, అవకాశాలతో జాతీయ పునరుత్పాదక ఇంధన రంగ వృద్ధిలో తదుపరి దశకు ఈ మూడు రాష్ట్రాలూ శక్తివంచన లేకుండా దోహదం చేయగలవు. ఈ నేపథ్యంలో నవ్య–పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన ఈ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ప్రభుత్వాల నాయకులు, సస్టెయినబుల్ ప్రాజెక్ట్స్ డెవలపర్స్ అసోసియేషన్, ఇండియన్ సోలార్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు ఒకే వేదికపైకి వచ్చారు.అంతర్జాతీయ సౌర కూటమి 9వ సమావేశం, గ్రీన్ హైడ్రోజన్‌పై 4వ అంతర్జాతీయ సదస్సుతోపాటు బీఆర్ఈ సమ్మిట్–2026ను నిర్వహిస్తున్నారు. ప్రపంచ అగ్రగాములు, విధాన రూపకర్తలు సహా పారిశ్రామికులు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు తదితరులందరూ ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి వచ్చారు.ఈ సందర్భంగా సస్టెయినబుల్ ప్రాజెక్ట్స్ డెవలపర్స్ అసోసియేషన్ పాలక మండలి సభ్యుడు శ్రీ రవివర్మ తొలుత ఆహూతులకు స్వాగతం పలకడంతోపాటు రోడ్‌షో నేపథ్యాన్ని వివరించారు.ఈ మేరకు పారిశ్రామిక సహకార బలోపేతం లక్ష్యంగా వాటాదారుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, బీఆర్ఈ సమ్మిట్–2026 వ్యూహాత్మక బృహత్ప్రణాళికను విశదీకరిస్తూ హైదరాబాద్ రోడ్‌షో ఒక సమగ్ర కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా కాలుష్య రహిత ఇంధన రూపాంతరీకరణ వైపు భారత్ ప్రస్థానాన్ని వివరిస్తూ, న్యూఢిల్లీ సమ్మిట్ స్థాయిని ఆవిష్కరిస్తూ–'ఇండియాస్ రెన్యూవబుల్ ఎనర్జీ జర్నీ', 'బీఆర్ఈ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో–2026' పేరిట రెండు చిత్రాలను ప్రదర్శించారు.అటుపైన నవ్య–పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ సీనియర్ ప్రతినిధి ఒకరు వివిధ అంశాలను విశదీకరించారు. ఈ మేరకు జాతీయ–అంతర్జాతీయ భాగస్వాముల కోసం వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రధానాంశాలు, ప్రతిపాదిత భాగస్వామ్య చట్రం తదితరాల గురించి వివరించారు. అనంతరం 'ఓఈఎం'లు, ప్రాజెక్ట్ డెవలపర్లు, పెట్టుబడిదారులకుగల వ్యాపార అవకాశాలు, వాణిజ్య భాగస్వామ్య నమూనాలపై ఒక ప్రత్యేక గోష్ఠి కూడా నిర్వహించారు. దీంతోపాటు అధికారిక బీఆర్ఈ సమ్మిట్ డిజిటల్ పోర్టల్, మొబైల్ అప్లికేషన్‌పై ప్రత్యక్ష ప్రదర్శన–వివరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ నూతన, పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ఎన్ఆర్ఈడీసీఏపీ) వైస్ ఛాన్సలర్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కమలాకర్ బాబు మెరుపు మాట్లాడుతూ... 2029 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని జోడించాలనే లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సమీకృత పరిశుద్ధ ఇంధన విధానం–2024 కింద రాష్ట్రం రూపొందించిన ప్రతిష్ఠాత్మక పరిశుద్ధ ఇంధన రోడ్‌మ్యాప్‌ను ఆయన వివరించారు. పునరుత్పాదక ఇంధనం, నిల్వ, గ్రీన్ హైడ్రోజన్, బయోఫ్యూయల్స్, పరిశుద్ధ ఇంధన తయారీ, పునరుత్పాదక ఇంధన తయారీ జోన్ (ఆర్ఈఎమ్‌జెడ్) వంటి ప్రాజెక్టులతో రాష్ట్ర బలమైన పెట్టుబడి ప్రతిపాదననూ ఆయన వివరించారు. ఇవి ఆంధ్రప్రదేశ్‌ను పరిశుద్ధ ఇంధన పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలుపుతాయని శ్రీ కమలాకర్ బాబు తెలిపారు. పరిశుద్ధ ఇంధన అవకాశాలను ప్రదర్శించడానికి, పెట్టుబడిదారులు, పారిశ్రామిక భాగస్వాములతో చర్చలు జరపడం లక్ష్యంగా భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో–2026లో క్రియాశీల భాగస్వామ్యం కోసం రాష్ట్రం ఆసక్తిగా ఉందనీ ఆయన తెలిపారు.తమిళనాడు గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (ఫైనాన్స్) శ్రీమతి బి. రాజేశ్వరి మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధన రంగంలో, ముఖ్యంగా పవన, సౌర విద్యుత్ రంగాల్లో తమిళనాడు సుదీర్ఘకాల నాయకత్వాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో సమీకృత పునరుత్పాదక ఇంధన వ్యవస్థ బలోపేతం కోసం రూపొందించిన ప్రణాళికలను ఆమె వివరించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని అనుసంధానించడంలో, గరిష్ట విద్యుత్ అవసరాలను తీర్చడంలో ఇంధన నిల్వ, పంప్డ్–స్టోరేజ్ ప్రాజెక్టుల ప్రాముఖ్యత పెరుగుతోందని ఆమె స్పష్టం



చేశారు. సరళీకృత, ఆన్‌లైన్ ఆమోద ప్రక్రియల ద్వారా పెట్టుబడిదారులకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలనూ శ్రీమతి రాజేశ్వరి ప్రముఖంగా ప్రస్తావించారు.తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టీజీరెడ్కో) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ అలీ ఫరూఖీ మాట్లాడుతూ... పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, పరిశుద్ధ ఇంధన తయారీ కోసం ప్రోత్సాహకాలను అందించే పరిశుద్ధ, హరిత ఇంధన విధానం–2025 మద్దతుతో తెలంగాణలో పెరుగుతున్న పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ప్రముఖంగా ప్రస్తావించారు. వేగంగా పెరుగుతున్న రాష్ట్ర ఇంధన అవసరాలను పరిశుద్ధ ఇంధనం ద్వారా తీర్చాలనే రాష్ట్ర దార్శనికతనూ ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అవకాశాలను అన్వేషించాల్సిందిగా పెట్టుబడిదారులు, తయారీదారులు, పరిశ్రమలను ఆహ్వానిస్తూ... భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో–2026లో క్రియాశీల భాగస్వామ్యానికి తెలంగాణ కట్టుబడి ఉందని శ్రీ ముషారఫ్ అలీ పునరుద్ఘాటించారు.నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) సంయుక్త కార్యదర్శి శ్రీ అనుపమ్ కుమార్ హైదరాబాద్ రోడ్‌షోలో ప్రసంగించారు. భారత పునరుత్పాదక ఇంధన ప్రస్థానం నూతన దశలోకి ప్రవేశించిందని ఆయన పేర్కొన్నారు. శిలాజేతర ఇంధన స్థాపిత సామర్థ్యం 300 గిగావాట్లను దాటిందనీ, 2030 నాటికి 500 గిగావాట్ల ప్రతిష్ఠాత్మక లక్ష్యం దిశగా దేశం పురోగమిస్తోందని శ్రీ అనుపమ్ కుమార్ తెలిపారు. ఈ పరివర్తన తదుపరి దశ కేవలం పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచడానికే పరిమితం కాదన్నారు. ప్రసారం, ఇంధన నిల్వ, తయారీ, గ్రీన్ హైడ్రోజన్, డిజిటల్ టెక్నాలజీలు, ఫ్లెక్సిబుల్ పవర్, డిమాండ్‌ను కలుపుకొని... ఒక సమీకృత, విశ్వసనీయ, సౌకర్యవంతమైన పరిశుద్ధ ఇంధన వ్యవస్థను నిర్మించడంపై ఈ దశ ప్రధానంగా దృష్టి సారిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధనం ఇకపై కేవలం పర్యావరణ అవసరం మాత్రమే కాదన్నారు. అది భారత ఇంధన భద్రత, ఆర్థిక సామర్థ్యం, పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక అభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పనకు కేంద్రంగా మారిందని శ్రీ అనుపమ్ కుమార్ పేర్కొన్నారు. సాంకేతికత, ఇంజనీరింగ్, తయారీ, పరిశోధన, వ్యవస్థాపనలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల బలాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ మూడు రాష్ట్రాలు పరిశుద్ధ ఇంధన సాంకేతికతల వినియోగదారులుగా మాత్రమే కాకుండా... భారత ఇంధన పరివర్తనలో ఉత్పత్తిదారులుగా, ఆవిష్కర్తలుగా, పెట్టుబడిదారులుగా, సాంకేతిక భాగస్వాములుగా ఎదిగే అవకాశం ఉందనీ శ్రీ అనుపమ్ కుమార్ తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పాదక రంగం, పవర్ ఎలక్ట్రానిక్స్, బ్యాటరీ, ఇతర నిల్వ సాంకేతికతలు, ఎలక్ట్రోలైజర్లు, గ్రీన్ హైడ్రోజన్, దాని ఉత్పన్నాలు, గ్రిడ్ సాంకేతికతలు, డిజిటల్ ఇంధన–నిర్వహణ వ్యవస్థలు, ఏఐ–ఆధారిత అంచనాలు, ఎలక్ట్రిక్ మొబిలిటీ, బయోఎనర్జీ, అధునాతన పదార్థాల వంటి రంగాల్లో పెరుగుతున్న అవకాశాలనూ ఆయన ప్రస్తావించారు. తమ పునరుత్పాదక ఇంధన రోడ్‌మ్యాప్‌లు, పెట్టుబడి అవకాశాలు, గ్రీన్–హైడ్రోజన్, నిల్వ ప్రణాళికలు, పారిశ్రామిక సామర్థ్యాలు, ఆవిష్కరణల వ్యవస్థలను ప్రపంచానికి ప్రదర్శించడానికి భారత పునరుత్పాదక ఇంధన సదస్సు, ఎక్స్‌పో–2026ను వేదిక గా ఉపయోగించుకోవాలని మూడు రాష్ట్రాలకూ ఆయన సూచించారు.

# అస్తిత్వ రికార్డుకు ఉట్టికట్టిన ఆయువు

**తెలుగు సాహిత్యంలో వివిధ సామాజిక,రాజకీయ, సాంస్కృతిక చైతన్యాల ఆధారంగా అనేక Poetic Movements పుట్టుకొచ్చాయి.1910 నుండి 1940 మధ్యన రాయప్రోలు, దేవులపల్లి వారదులుగా వెలుబడిన ఆత్మాశ్రయత (subjectivity) ప్రధాన భూమికగా భావవాదం పురుడు పోసుకున్నది. 1930 నుండి సామాజిక సమానత్వంపై వర్గ పోరు కవిత్వం బయలుదేరి మార్క్సిజం భావజాలంతో శ్రీశ్రీ లాంటి పెద్దలు అభ్యుదయ కవిత్వం రాశారు.1960 నుండి దిక్కార కవిత్వం బయటకు పొక్కి నగ్నముని, నిఖిలేశ్వర్ వంటి దిగంబర కవుల ప్రస్థానాన్ని చూపెట్టింది.1970 వచ్చేసరికి అక్షరం ఆయుధంగా మలచబడి వరవరరావు వంటి ప్రముఖుల ఎంట్రీతో విప్లవ వాదం బాటలు తెరుచుకున్నాయి.1980 నుండి స్త్రీల వివక్షత పై ఓల్గా, విమల వంటి ప్రముఖులతో స్త్రీవాదం బయలుదేరింది.1990 తరువాత ఖాదర్, స్కైబాబ, యాకూబ్ మొదలైన వారితో మైనార్టీ వాదం పురుడు పోసుకున్నది. అటు తర్వాత వృత్తి కులాల సామాజిక బాధ్యత నుండి సామాజిక చైతన్యం, అస్తిత్వ నినాదంతో బహుజన బీసీ వాదం వైపు ఆ సామాజిక వర్గ కవులు కొత్త వాదానికి తెరదీశారు. భాషా వివక్షత, సాంస్కృతిక విలక్షణతపై తెలంగాణ ఆత్మగౌరవ కవిత్వం కూడా ఒక ఉద్యమ వాదాన్ని మొదలు పెట్టింది. ఇలా సాహిత్యం ఒక్కో కాలంలో ఒక్కో లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకొస్తున్న తరుణంలో కొందరు కవులు ప్రత్యేకించి వాదాల వైపుకు వెళ్లే సామాజిక ఆవశ్యకత ఏర్పడ్డది.**

తెలంగాణలో ముఖ్యంగా ప్రస్తుతం బహుజన వాదంలో పుస్తక ప్రవాహం మొదలైనదని. 2002లో జూలూరు గౌరీశంకర్ రాసిన వెంటాడే కలాలు వెనుకబడిన కులాలు బీసీ వాదానికి పునాదిగా చెప్పవచ్చు. వారితో పాటు బి.ఎస్. రాములు, కాలువ మల్లయ్య, బాణాల శ్రీనివాసరావు మొదలైన కవుల రచనలు దీనికి మరింత పరిపుష్టిని చేకూర్చినవి. ఇలాంటి అస్తిత్వ చైతన్య పరులు బీసీ వాద కవిత్వంలో తమ కులము, వృత్తి గోడుతో పాటు రాజకీయ అవనికపై జెండా ఎగరవేయాలని కవిత్వం రాయిస్తున్నారు.

బీసీ వాదం చమట పులిమిన రక్తపు ముద్దల ఐక్యత అంటూ సబ్బండవర్ణాలకు తామే పునాది రాళ్లమని అస్తిత్వ వేదనను, సాహిత్య క్షోభను తట్టుకోక గాయం నుండి గేయం ఉద్భవించినట్లు, స్వీయ అనుభవ సాహిత్య సారాన్ని ఒంపి 'తెలంగాణ బీసీ వాద సాహిత్యం' పేరుతో విమర్శగ్రంథాన్ని డా. అట్టెం దత్తయ్య. 2021 వెలువరించాడు.


బహుజనుల బానిస విముక్తి కోసం, చైతన్యం కోసం కృషి చేయాలనే గాఢమైన వాక్యాన్ని పూలే నోట చెప్పించడం వెనుక బీసీ వాద ఆవశ్యకతను దత్తయ్య నొక్కి చెబుతాడు. ప్రపంచీకరణ నేపథ్యంలో జీవనాధారం కోల్పోయిన కులవృత్తులు చేసే కార్మిక యోధులు రాజకీయ ఏకీకరణకు నడుం బిగించాలని ప్రధాన ఉద్దేశాన్ని ఇందులో దత్తయ్య సూచించాడు. బీసీ కులాల బిడ్డలు తమ అస్తిత్వ గాయాలను మాన్పుకొనుటకు తనను తానుగా పరిచయం చేసుకొని తమ ఆర్థిక సామాజిక స్థితిగతులను ముందు తరాలకు అందించే మానవీయ స్ఫురణను రికార్డు చేయాల్సిన ఆవశ్యకత ఉందని, బీసీ వాదానికి బలమైన పునాదులు పడాలని అట్టెం గారి ఆశయంగా కనిపిస్తుంది.

ఇంతకు బీసీలు ఎవరు? అనే తాత్విక కోణంపై ఈ పుస్తకంలో అనేక చర్చోపచర్చలు ఉదహరించబడ్డాయి. దళిత బహుజన వాదం వేరు కుంపటి తప్పలేదు. అంబేద్కర్ స్ఫూర్తి పాటింపబడలేదని,బీసీల దృక్పథం వేరు అనే అంశం తెరపైకి వచ్చి విస్తృతమైన సాహిత్య ప్రయాణానికి కొత్తబాట అవసరమనే ఆలోచనలను సృష్టిస్తుంది ఈ పుస్తకం. "బీసీలు అంటే ప్రధానంగా చేతివృత్తులు, కుల వృత్తులు, సేవావృత్తులు చేస్తూ శతాబ్దాలుగా సమాజంలో, చరిత్రలో కీలక పాత్ర పోషిస్తున్న సమాజ నిర్మాతలు, సంపద సృష్టికర్తలు" (బిఎస్. రాములు – బిసి కథలు ఒక విశ్లేషణ). మరీ సమాజ కీలకలు సేవకులుగానే మిగిలారా? అనే ప్రశ్న తలెత్తి రాజకీయ ప్రయోజనాలు ఆశించే దిశగా అడుగులు పడాలనే నేపథ్యాన్ని ఈ పుస్తకం గుర్తు చేస్తుంది.

వెనకబడిన అస్తిత్వాలనుంచి వచ్చిన కొందరు విస్తృత రచనలు చేస్తున్నారనీ చెప్తూ తమ సొంత అస్తిత్వాన్ని మాత్రం సాహిత్య రూపం చేయడం లేదనే ఆవేదన దత్తయ్య అనుభవ వాక్యంగా పేర్కొంటాడు. సమకాలీన కవిత్వం కవులు రెండు పెడ ధోరణులకు గురవుతున్నారని తాము రాసే కవిత్వం అందరికీ నచ్చాలనే ధోరణి, అందరి మన్ననలు మెప్పు పొందాలని మరో ధోరణితో సొంత గొంతుకను కత్తిరించి, మెప్పు పొందాలనే వాదానికి తమ స్వరాన్ని తర్జుమా చేసుకుంటున్నారని పలికిన విమర్శకుల మాటల ఆంతర్యం, పై వ్యాఖ్యానానికి నిదర్శనంగా చెప్పవచ్చు. చివరికి సామాజిక వర్గాల క్షోభను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడేదే బీసీ వాద సాహిత్యం అనే నినాదాన్ని అట్టెం దత్తయ్య తెలంగాణ బీసీ వాద సాహిత్యం – పరిచయం అనే శీర్షికన ఉద్ఘాటించారు.

పద్య కవిత్వంలో బీసీ వాదం అనే అంశములో బీసీ కులాల నుంచి వచ్చిన సాహిత్య ప్రకాశకులను వారి రచనల స్ఫూర్తిని పాఠకునికి అందజేసే ప్రయత్నంలో, బీసీ కులాలలో మైనార్టీ వర్గమైన పిచ్చుకగుంట్ల వారు, ఉప్పరులు, మేదరులు, గంగిరెద్దులవారి సాహితీ ప్రేరకులను పరిచయం చేయుటలో ప్రాచీన కావ్యరచనా చరిత్రను వాస్తవ కోణంలో పరిచయం చేయుటకు అట్టెం గారు పడిన శ్రమ ఆయనలోని సమగ్ర అధ్యయన దృక్పథం కనిపిస్తుంది.

తెలంగాణ పాటలో బీసీ వాదం శీర్షికలో గాయపడ్డ దేహం గేయంగా మలుచుకోకపోవడం అత్యంత దురదృష్టమనే విషయాన్ని ఊటంకిస్తూ, వాగ్రూపంలో ఉన్న జానపదం లిఖిత రూపం చెందకపోవడాన్ని రచయిత తీవ్రంగా ఆక్షేపిస్తాడు. తెలంగాణ అస్తిత్వంలో పాటకున్న ప్రాశస్త్యం వివరిస్తూనే, బిసి ఆశ్రితకులాల ప్రస్తావనలో విశ్వకర్మల వంటి వాళ్లకు పాట రూపంలో సాహిత్యం




లిఖిత బద్ధం కాలేదనే ఆవేదనను గుర్తు చేస్తాడు. బీసీ కులవృత్తులు ధ్వంసం కావడం వల్ల, బతుకులు విచ్ఛిన్నమవుతున్న తీరును కొన్ని పాటల ఆనవాళ్లను రాబోయే బీసీ కవులకు చైతన్య చిహ్నంగా ఉంటుందనే వాదాన్ని గట్టిగా వినిపిస్తాడు దత్తయ్య. ఇక్కడ వడ్డెర జీవితాలపై చరబండ రాజు రాసిన గీతాల రుచి చూపిస్తాడు. ఒకవైపు సమానత్వం,రాజ్యాధికారం కావాలనే వాదంతో పాటు, పొట్టకూటి కోసం పోరాడే వడ్డెర బతుకు చిత్రాలను ఏపూరి సోమన్న, విమలక్కల నోటి పాటల జలదరింపులు ఆ వర్గానికి చెందిన భవిష్యత్ తరానికి మేలుకొలుపు రాగం అవుతాయనే ఆశావాద దృక్పథాన్ని దత్తయ్య నొక్కి చెప్పాడు.

వచన కవిత్వం వంతు తిరిగేసరికి చాలామంది కవుల ప్రస్తావన తీసుకొచ్చి బహుజన రాజ్యాధికారానికి వారసత్వ సంపదలో భాగంగా వచన కవిత్వం పండింది. అనేక కులాల ప్రస్తావన తెచ్చినప్పటికీ ప్రత్యేకించి సూర్య బలిజలు కొట్లాడి తిరగబడాలని పలు సూచనలు చేస్తాడు. ఇక్కడ ప్రసేన్ రాసిన 'కన్నీటి నది దోచుకెళ్ళిన నావ నా పద్యం' అనే కవితలో..

"ఒక్క బాల్యంలోనే శతకోటి వృద్ధాప్యాల భారం
వైఫల్యం వెన్నెముకైనప్పుడు జీవితం గండశిలే…"

ఇంకా పగడాల నాగేందర్, అమ్మంగి వేణుగోపాల్ రాసిన కవితల్లోని నిగూడార్థాన్ని దత్తయ్య కన్నులకు కట్టినట్లుగా చూపుతాడు. గాండ్లకులం/గానుగ కులం ప్రస్తావనలో జూకంటి జగన్నాథం రాసిన 'ఆశ లేని కులం కశ్చి గోస' అనే దీర్ఘ కవితను గుర్తుకు తెచ్చి రోమాలు నిక్కపొడిచే కొన్ని దీర్ఘ కవిత వాక్యాలను దృశ్యామానం చేస్తాడు.

కథా సాహిత్యంలో బహుజనుల రచనల వలన సాంప్రదాయ విషయాలు కాకుండా చైతన్యపరిచే కథా రచన ఆవశ్యకతను తెలియజేసే సందర్భంలో బీసీలలో ఎక్కువ జనాభా ఉన్న కులాలతో పాటూ అల్ప సంఖ్యాక వర్గమైన గొల్లకురుమలు, ఆరెకటికలు, గంగిరెద్దులవారు, వంజరులు, ఉప్పరులు, భట్రాజులు, పట్కారీలు, జోగినిలు, దొమ్మరులు, దాసరులు, కాటికాపల వారు, పూసలకులం వారిని ప్రత్యేకించి పరిచయం చేయడంలో అట్టెం గారు సక్సెస్ అయ్యాడని చెప్పవచ్చు. ఇలాంటి కులాల అస్తిత్వ రికార్డుకు ఈ బీసీ వాద సాహిత్య పుస్తకం రిఫరెన్స్ గా మిగలడం దత్తయ్య సాధించిన విజయంగా నమోదు చేసుకోవచ్చు. నవలా విషయంలో కూడా అనేక అస్తిత్వ నివేదికలు రావాల్సిందని తెలుపుతూ సంచార కులాల ప్రస్తావన కూడా తెస్తాడు.

**చైతన్యవంతం చేసే బీసీ వాద సాహితీ ప్రక్రియలపైన సముచిత స్థానంలో విమర్శ ఉండాలనే తపనను తపస్సులా స్వీకరించిన దత్తయ్య శ్రమ విజయతీరం చేరిందని చెప్పవచ్చును. ప్రస్తుతం నడుస్తున్న బీసీ వాద ఉద్యమ కార్యాచరణకు ఈ పుస్తకం ఎన్సైక్లోపీడియగా పని చేస్తుందనడంలో సందేహమే లేదు. రచయిత సుమారుగా వందకు పైగా పుస్తకాలను పరిశీలన చేసి పరిశోధన వాక్యముగా తానే నిలబడి తెలంగాణ బీసీ వాద సాహిత్య పరిపుష్టికి ప్రాణం పోశాడని చెప్పవచ్చు. ఇందులో రచయిత ఆత్మాశ్రయత గొప్ప కనెక్టివిటీని తెచ్చిపెట్టింది. ఈ పుస్తకం తోనే ఆగకుండా ప్రస్తుతం వివిధ కులాలపై కథా సంకలనాలకు సంపాదకత్వం వహిస్తూ, నూతన కవులను వెలికి తీయడం, భావి బీసీ తరానికి సమగ్ర సాహిత్యం అందించే దిశగా ఆయన ప్రయాణం కొనసాగడం సాహితీ జగత్తు హర్షించదగ్గ విషయం. అట్టెం గారి కృషి సఫలీకృతం కావాలని ఆశిస్తూ, బీసీ వాద సాహిత్యం ఆయన కోరుకున్నట్లుగా మరింత వెల్లివిరియాలని ఆశిద్దాం.**

**కవులకు ఉత్ప్రేరకంగా నిలిచిన దత్తయ్య గారి ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ బహుజన రాజ్యాధికారం ఫలవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.**

**(సెప్టెంబర్ 3న, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ సాహితీ పురస్కారం అందుకుంటున్న సందర్భంగా)**



గన్నోజు ప్రసాద్ ,9491617161

# ఉజ్బెకిస్తాన్ తో వాణిజ్యం నూతన అధ్యాయానికి శ్రీకారం

ప్రధాని నరేంద్ర మోడీ గారి ఉజ్బెకిస్తాన్ రెండు రోజుల పర్యటన ఇరుదేశాల సాంస్కృతిక వారిసత్వ పరిరక్షణ పురోగతి నుండి అణు ఇంధనం సరఫరా వరకు అనేక రంగాల్లో చారిత్రిక ప్రగతికి నాంది పలికిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. ఉజ్బెకిస్తాన్ - భారత్ మధ్య అనేక శతాబ్దాల సాంస్కృతిక బంధం ఉందని దాన్ని పటిష్టం చేసుకునే విధంగా అక్కడ హిందీ నేర్చుకునే విద్యార్థులకు లాల్ బహుదూర్ శాస్త్రి స్కాలర్షిప్ ఇవ్వనున్నామని అలాగే సంస్కృతం నేర్చుకునే విద్యార్థులకు అక్కడ విశ్వవిద్యాలయంలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేయబోవటం అభినందనీయం. భారతీయ పురావస్తు శాఖ ద్వారా ఆ దేశంలో శతాబ్దాల క్రితం నిర్మితమైన బౌద్ధ స్తూపాల పునరుద్ధరణ కోసం ఒప్పందం చేసుకోవటం ఒక మంచి పరిణామం అని రవి కిరణ్ అన్నారు.భారతదేశ భవిష్యత్తు విద్యుత్ అవసరాలని సుస్థిరం చేసుకోవాలంటే అణు విద్యుత్ తప్పనిసరి కానీ భారతదేశంలో అణు ఇంధనం అంతంత మాత్రమే. ఈ కొరతని తీర్చడానికి ఉజ్బెకిస్తాన్ ముందుకు రావడం దానికి ఒప్పందం చేసుకోవటం ఒక మంచి పరిణామం అలాగే అన్ని ఎలక్ట్రానిక్ పరికరాల్లో వాడే సెమీ కండక్టర్ చిప్స్, వాటి తయారీకి కావలసిన ముడి పదార్థం అరుదైన ఖనిజాలు. ఇవి మెండుగా ఉజ్బెకిస్తాన్ దేశంలో ఉన్నాయి. వీటి తవ్వకాల నిమిత్తం భారతదేశం ఒప్పందం చేసుకోవటం ఒక మంచి పరిణామం. ఇప్పటి వరకు ఏటా ఇరుదేశాల మధ్య పదివేల కోట్ల



వాణిజ్యం జరుగుతుంటే 2030 కల్లా దాన్ని 50 వేల కోట్లకి పెంచే విధంగా నిర్ణయం తీసుకోవడం ఒక మంచి పరిణామం. అంతేకాక భారతదేశంలో ఉన్న యూపీఐ డిజిటల్ పేమెంట్ విధానం ఇకపై ఉజ్బెకిస్తాన్ లో కూడా అమలు అయ్యే విధంగా ఒప్పందాలు చేసుకోవటం ఒక మంచి పరిణామం.ఉజ్బెకిస్తాన్ దేశ అత్యుత్తమ పౌర పురస్కారాన్ని ప్రధాని నరేంద్ర మోడీ గారికి అందించడం ఆనంద దాయకం. ప్రపంచంలో అనేక దేశాలు తమ ఉత్తమ పౌర పురస్కారాన్ని ప్రధాని నరేంద్ర మోడీ గారికి అందిస్తున్న పరంపరలో ఇది 36వది కావటం విశేషం. ఇది ప్రధాని మోడీ గారికి ఇచ్చిన పురస్కారం కాదు ఇది భారతదేశ 140 కోట్ల ప్రజలకి ఆయా దేశ ప్రజలు అందిస్తున్న గౌరవం ప్రేమకి ప్రతీక అని రవి కిరణ్ కొనియాడారు. ప్రధాని మోడీ గారి ఉజ్బెకిస్తాన్ పర్యటన ఇరుదేశాల ప్రజల మధ్య మరింత మైత్రిని మరింత వాణిజ్యాన్ని మరింత సాంస్కృతిక ప్రగతికి గట్టి పునాదులు పడ్డాయని రవికిరణ్ ఆనందం వ్యక్తం చేశారు.



పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్ర ప్రదేశ్

# పంట ఏపుగా పెరిగినా రాని దుంపలు



- నిలువునా మునిగిన చేవెళ్ల, శంకర్పల్లి బీట్‌రూట్ రైతులు!
- నాణ్యత లోపించిన విత్తనాలతో చేతికొచ్చిన పంట చేజారే పరిస్థితి
- లక్షల్లో పెట్టుబడి పెట్టి అప్పుల పాలవుతున్న వైనం
- ప్రశ్నిస్తే పొగరుబోతు సమాధానాలు ఇస్తున్న సదరు కంపెనీ ప్రతినిధులు
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

**శంకర్పల్లి, వెలుతురు ఆగస్టు 31 :**

రెక్కలు ముక్కలు చేసుకుని, రెండొందల ఆశలతో పెట్టుబడి పెట్టిన బీట్‌రూట్ రైతులకు గుండెకోత మిగిలింది. నాణ్యత లేని విత్తనాల వల్ల పంట ఏపుగా పెరిగినప్పటికీ, భూమిలో దుంపలు ఊరకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. చేవెళ్ల, శంకర్పల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఈ నకిలీ విత్తనాల దందా అన్నదాతలను కోలుకోలేని దెబ్బ తీసింది. కంపెనీల మోసాన్ని ప్రశ్నించిన రైతులకు అండగా నిలవాల్సిన యాజమాన్యాలు, బాధ్యతారహితంగా సమాధానాలు ఇస్తూ ముఖం చాటేస్తుండటంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.





### ఆకు పచ్చగా.. లోపల ఖాళీ!

స్థానిక మార్కెట్లలో లభించే ఓ ప్రముఖ కంపెనీకి చెందిన బీట్‌రూట్ విత్తనాలను నమ్మి ఈ ప్రాంత రైతులు ఎకరాకు వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారు. విత్తిన కొద్దిరోజులకే మొక్కలు నాణ్యంగా, పచ్చగా పెరిగాయి. ఎరువులు, పురుగుల మందులు సకాలంలో అందిస్తూ లక్షలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టారు. తీరా పంట చేతికొచ్చే సమయానికి, పైకి మొక్కలు ఏపుగా పెరిగినా.. భూమిలో దుంపలు మాత్రం అస్సలు ఊరలేదు. ఎకరాకు కనీస దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు.

### కంపెనీల బేఖాతరు..అధికారుల నిర్లక్ష్యం

తాము మోసపోయామని గ్రహించిన బాధితులు, సదరు విత్తన కంపెనీ డీలర్లను, ప్రతినిధులను సంప్రదించగా వారి నుంచి దారుణమైన సమాధానాలు ఎదురయ్యాయి. "వాతావరణ మార్పుల వల్లే అలా జరిగి ఉంటుంది, మా విత్తనాల్లో ఎలాంటి లోపం లేదు" అంటూ కంపెనీ వారు బాధ్యతను రైతులపైకే నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. అటు వ్యవసాయ శాఖ అధికారులు సైతం క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### న్యాయం చేయకుంటే ఊరుకోం బాధితులు

అప్పులు తెచ్చి సాగు చేస్తే, ఇప్పుడు కనీసం పెట్టుబడి కూడా దక్కేలా లేదని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. నాణ్యత లేని విత్తనాలు అమ్మిన కంపెనీపై కఠిన చర్యలు తీసుకుని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు తగిన నష్టపరిహారం చెల్లించేలా చూడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నారు.



# ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల అవగాహన

- మూఢనమ్మకాలను నమ్మవద్దు సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి: మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు

**మంచాల వెలుతురు ఆగస్టు 31:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యా లయంలో మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు ఆధ్వర్యంలో పౌరహక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభకుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ము దిరాజ్ మంచాల ఆర్ ఐ అధికారి సుజాత ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ప్రజాగ ళం దామర భూపాల్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామా ల్లో జరిగే వివిధ సంఘటనల గు రించి పోలీస్ స్టేషన్ సిఐ మధు దృష్టికి తీసుకువెళ్లారు ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ ప్రజలు మూఢన మ్మకాలను నమ్మవద్దు



ఏదైనా వైద్యం వికటిస్తే మంచి వైద్యుని సంప్రదించి వైద్యం చే యించుకో వాలి అని అన్నారు వాహనం నడిపే ప్రతిపౌరుడు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలి అని అన్నారు యువకులు మద్యపానానికి డ్రగ్స్ కు దూరంగా ఉండాలి యువకులు మంచి మార్గంలో న డవా లి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి సైబర్ యినేరగాలపట్ల అజాగ్రత్తగా ఉండాలి అని అన్నారు గ్రామంలో గ్రామంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయి స్తే నాదృష్టికి తీసుకు రావాలి అని అన్నారు కార్యక్రమంలో ఆరుట్ల గ్రామపంచాయతీ జిపిఓసు హాసిని అల్లంపల్లి శ్రీనివాస్ గుప్తా ఆర్ల శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లిలో పేరుకే ప్రజావాణి....

- సమస్యలు వినే అధికారులు ఎక్కడ.... ?

**శంకర్ పల్లి, వెలుతురు ఆగస్టు 31 :**

శంకర్ పల్లి మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి (ఎంపిడివో) కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ ప్రోగ్రాం) ప్రస్తుతం అధికారుల గైర్హాజరు మరియు సమయపాలన లోపించడం వల్ల తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది.తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను స్థానికంగానే వేగంగా పరిష్కరించేందుకు 'ప్రజావాణి'ని మండల స్థాయికి విస్తరించింది. అయితే శంకర్ పల్లి మండలంలో ఈ కార్యక్రమ నిర్వహణ తీరుపై ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సోమవారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభం కావాల్సిన ఈ కార్యక్రమానికి ముఖ్యమైన శాఖల అధికారులు సకాలంలో హాజరు కావడం లేదు. దీనివల్ల దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది.

### మొక్కుబడి నిర్వహణ

నిర్ణీత సమయానికి కేవలం కొద్దిమంది అధికారులు (మండల నోడల్ అధికారి, విద్యుత్ ఏఈ, మిషన్



భగీరథ ఏఈ వంటి వారు) మాత్రమే అందుబాటులో ఉంటుండగా, మిగిలిన వారు ఆలస్యంగా వస్తుండటంతో కార్యక్రమం అపహాస్యమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తుల సంఖ్య, ప్రజల సమస్యలపై తీసుకున్న చర్యల వివరాలను అధికార యంత్రాంగం పారదర్శకంగా వెల్లడించడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేయడానికి లేదా అధికారిక వివరాల కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రజావాణి అధికారిక పోర్టల్ ను సందర్శించవచ్చు. శంకర్ పల్లి మండల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# దాద్ పల్లి గ్రామంలో జాటోత్ సాలమ్మ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు

- మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ గ్రామసర్పంచ్ నేనావత్ శాంతి రాజునాయక్

**మంచాల వెలుతురు ఆగస్టు 31:**

మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన జాటోత్ సాలమ్మ మృత దేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన మంచాల మండలం మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్ గ్రామసర్పంచ్ నేనావత్ శాంతి రాజు నాయక్. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిప్రగాఢ సానుభూతి తెలిపారు ఈసందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మంచితనానికి మారు పేరు ఆప్యాయత అనురాగం కలిపిన గుణం ఎదుగుదలకు కారణ మైన జాటోత్ సాలమ్మ మరణం తీరనిలోటు మాపార్టీకి మా గ్రామానికి గత కొన్నిసంవత్సరాల నుండి అనునిత్యం మాకు వెన్నంటే ఉండి ప్రోత్సహించి నిత్యం మాకు మాపార్టీకి మేలు చేకూర్చే విధం గా ఉండేది మాకు పెద్దదిక్కుగా ఉండే జాటోత్ సాలమ్మ మరణం మాపార్టీకి తీరని లోటు అని అన్నారు ఈ కార్యక్రమంలోబి అర్ ఎస్ పార్టీ శ్రేణులు మాజీ సర్పంచ్ నర్సింగ్ అనిత వెంకటేష్ గౌడ్ ఉప సర్పంచ్ కావేటి నర్సింగ్ రావు వార్డు మెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు మామిడి పల్లి పరమే ష్ నేనావత్ పార్వతి రాజేందర్ నేనావత్ సునీత శంకర్ పాలిత్య లక్ష్మణ్ సతీష్ రాజపే ట దర్శన్ మంటి జంగయ్య మంటి అశోక్ కుమార్ గోపి లకపతి ఆర్టీసీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ పోరుబాటను విజయవంతం చేయాలి



- రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 31:**

ఇబ్రహీంపట్నంలో మున్సిపాలిటీ శేరిగూడలో కన్వెన్షన్ హాల్లో బిఅర్ ఎస్ పార్టీ ఇబ్రహీంపట్నం ని యోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజ రైన ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లాఅధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను.అమ లు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ పార్టీచేపట్టనున్న కాం గ్రెస్420మోసాలపై పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈమే రకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకు లతో జిల్లాపార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు ఈసమావేశంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాల్గొన్నారు ఈ సంద ర్భంగా మాట్లాడుతూఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను 100రోజు ల్లో అమలు చేస్తామని చెప్పి దాదాపు1000 రోజులు గడుస్తున్నా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ఈసమావేశంలో చర్చించారు బీఆర్ఎస్ పార్టీ అధిష్టా నం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2వ తేదీనుంచి 8వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగాచేపట్టను న్నకా ర్య క్రమాలనుఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పటిష్టంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూ పొందించారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు.ఎన్నికల హామీల అమ లులో జరుగుతున్న జాప్యం ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిగ్రామానికి ప్రతి ప్రజానీ కానికి చేరవేసేలా పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని నాయకులకు దిశాని ర్దేశం చేశారు ప్రతిఒక్కనాయకుడు కార్యకర్త ఈకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ 420 మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతిని ధు లు మున్సిపాలిటీల కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కుంట్లూరులో ఘనంగా గ్యారాల శ్రీనివాస్ నూతన గృహప్రవేశం

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు ఆగస్టు 31 :**

హయత్‌నగర్ మండలం కుంట్లూరు గ్రామంలో గ్యారాల శ్రీనివాస్ నూతన గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన గృహంలోకి అడుగుపెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై నూతన గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను అభినందిస్తూ, నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవిం చాలని ఆకాంక్షించారు.<అనంతరం గ్యారాల శ్రీనివాస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు వేడుకకు విచ్చేసిన అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు, అతిథులు, కాలనీ వాసులకు ప్రత్యేకంగా విందు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ గృహప్రవేశ వేడుకకు బంధుమిత్రులు, గ్రామ పెద్దలు, కాలనీ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కుంట్లూరులో వేడుక సందడిగా సాగింది.

# సౌత్ ఈస్ట్ కోస్ట్ లాక్రోస్ ఛాంపియన్ షిప్ - 2026 లో కాంస్య పతకం సాధించిన భారత మహిళా జట్టు

- భారత జట్టు లో ఆడిన ఇద్దరు బీసీ గురుకుల విద్యార్థులు గోపిక, సంగీత
- విద్యార్థులను అభినందించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, కమీషనర్ బాల మాయాదేవి, కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

అంతర్జాతీయ స్థాయిలో మలేషియాలోని కౌలాలంపూర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన సౌత్ ఈస్ట్ కోస్ట్ లాక్రోస్ ఛాంపియన్‌షిప్ – 2026 పోటీలో తృతీయ బహుమతి(కాంస్య పతకం) సాధించిన భారత మహిళా జట్టు లో బీసీ గురుకుల విద్యార్థులు గోపిక, సంగీత పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటారని బీసీ గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐ ఎఫ్ ఎస్ గారు తెలిపారు. బీసీ గురుకుల కాలేజీలో ఇంటర్




చదువుతున్న పి. గోపిక , సంగీత 5వ తరగతిలో బీసీ గురుకుల పాఠశాల లో చేరారని, వారిలో లాక్రోస్ క్రీడపై ఉన్న ఆసక్తి ని గమ నించి శిక్షణ ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టు లో ఆడి పతకాలు సాధించిన విద్యార్థులను, వారికి క్రీడల్లో శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్స్ అంజలి, మమత, శోభ , లాక్రోస్ క్రీడా కోచ్ లు శివకుమార్, ప్రిన్సిపాల్ శ్రీలతలను బీసీ సంక్షే మ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ప్రభుత్వ సల హాదారు వి. హనుమంతరావు, కమిషనర్ బాల మాయా దేవి, కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు.

# ఆరుట్లలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల చీరల కట్టుబాట్లపై ఫ్యాషన్ షో

- భారతదేశంలోని భిన్నమైన డ్రేపింగ్ శైలులపై ప్రజలకు అవగాహన కల్పించిన విద్యార్థులు

**మంచాల వెలుతురు ఆగస్టు 31:**

మంచాల మండలం ఆరుట్లగ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయం విద్యార్థు లు గ్రామస్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా రు ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంకమ్యూని టీ సైన్స్ కళాశాలలోని దుస్తులు మరియు వస్త్రాలు విభాగానికి చెందిన విద్యార్థులు గ్రామీణఅవ గాహన పని అనుభవ కార్యక్రమం రావేపులో భాగంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల చీరల కట్టుబాటు శైలులపై ఫ్యాషన్ షో నిర్వహించారు ఈకార్యక్రమంలో భారతదేశంలోని వివిధ రా ష్ట్రా లుమరియు ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చీరల కట్టుబాటు శైలులను విద్యార్థులు ప్రదర్శించారు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర గుజరాత్ బెంగాల్ కేరళ తమిళనాడు తదితర ప్రాంతాల్లో ప్రాచుర్యంలో ఉన్న భిన్నమైన చీరల కట్టుబాటు పద్ధతులను ప్రదర్శిస్తూ వాటి ప్రత్యే కతలు సాంస్కృతిక ప్రాధాన్యత మరియు ఉపయోగించే




సందర్భాలను గ్రామస్థులకు వివరించా రుఅలాగే చీరను శరీర ఆకృతి వాతావరణ పరిస్థితులు పని స్వభావం మరియు సందర్భానికి అనుగుణంగా సరైన విధంగా కట్టుకోవడం వల్ల సౌకర్యం అందం మరియు చీరధరించే విధానం లో ప్రత్యేకత ఉంటుందని విద్యార్థులు వివరించారు సంప్రదాయ వస్త్రధారణను పరిరక్షించ డం తో పాటు ఆధునిక కాలంలో కూడా వివిధ డ్రేపింగ్ శైలులను అనుసరించవచ్చని తెలిపారు గ్రా మస్థులు ఫ్యాషన్ షోను ఆసక్తిగా వీక్షించి వివిధ ప్రాంతాల చీరల కట్టుబాటు పద్ధతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో భారతదేశంలో ని వస్త్ర వైవిధ్యం సంప్రదాయ చీర ల కట్టుబాట్లు సాంస్కృతిక వారసత్వం మరియు సందర్భానుసార మైన వస్త్రధారణపై అవగాహన పెంపొందింది.

## ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను కలిసి దివ్యాంగుల హక్కుల చట్టం

- 2016 పై సదస్సు ఏర్పాటు చేయాలని కోరిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం.




**రామన్నపేట వెలుతురు ఆగస్టు 31:** హైదరాబాద్ దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం భారత ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టం–2016ను తీసుకువచ్చి దాదాపు పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఈ చట్టంలోని హక్కులు, నిబంధనలపై దివ్యాంగులకు, సాధారణ ప్రజలకు తగినంత అవగాహన లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. చట్టంపై సమాజంలో పూర్తి స్థాయి అవగాహన కల్పించినప్పుడే దివ్యాంగుల హక్కులను గౌరవించినట్లవుతుందని, అవగాహన లేని కారణంగా దివ్యాంగుల ఆత్మగౌరవం, హక్కులు, సమాన అవకాశాలు అనేక సందర్భాలలో హరించబడుతున్నాయని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దివ్యాంగుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దివ్యాంగుల హక్కుల చట్టం–2016పై ప్రత్యేక అవగాహన సదస్సును ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌ను విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ప్రతినిధులు కలిసి కోరారు. ఫోరం ప్రతినిధుల విజ్ఞప్తిపై ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించి, చట్టం–2016పై అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తామని విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. అశోక్ కి హామీ ఇచ్చారు. అనంతరం దివ్యాంగుల హక్కుల చట్టం–2016 పుస్తకాన్ని రిజిస్ట్రార్‌కు అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ , ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.



**నకిరేకల్ వెలుతురు ఆగస్టు 31:** నకిరేకల్ నియోజకవర్గం చందంపల్లి గ్రామంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు పాలడుగు శ్రీనివాస్ వాళ్ల అమ్మ గారు పాలడుగు బాలమ్మ గారి సంతాప సభ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ బొల్లెపల్లి స్వామి నామ సైదులు రావుల పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.



**చిట్యాల వెలుతురు ఆగస్టు 31:** ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకుడు, తెలంగాణ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ డా.వలిగొండ నరసింహ,తండ్రిగారి మరణవార్త తెలుసుకుని సోమవారం రోజున చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో నరసింహ గారిని పరమార్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ బొల్లెపల్లి స్వామి నామా సైదులు రావుల పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ లో లైట్ల ఏర్పాటు

- పండుగల సందర్భంగా కౌన్సిలర్ ప్రత్యేక చొరవ

**మోత్కూరు, ఆగస్టు 31,వెలుతురు :** బోనాలు, వినాయక చవితి పండుగల సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ 12వ వార్డు సాయినగర్ కాలనీలో కౌన్సిలర్ మెంట రమణ నగేష్ స్వయంగా పర్యటించి కాలనీవాసుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా అవసరమైన ప్రాంతాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరడంతో వెంటనే ఎలక్ట్రీషియన్‌ను పిలిపించి లైట్లు ఏర్పాటు చేయించారు. వినాయక మండపం వద్ద అదనంగా మరో లైట్‌ను ఏర్పాటు చేయించారు.కౌన్సిలర్ మెంట రమణ నగేష్ మాట్లాడుతూ, "ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడం నా బాధ్యత. పండుగల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం"



అన్నారు. లైట్లు ఏర్పాటు చేయించినందుకు కాలనీ వాసులు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షాకిరుద్దీన్, షేక్ గౌస్, అన్నెపు భరతమ్మ, షేక్ జుబేదా, కొంతం లక్ష్మమ్మ, ఐషా సిద్ధిక, మహమ్మద్ అమీన్, చేపూరి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి సర్వోన్నతమైనది

- రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డా,, లక్ష్మి నర్సింహారెడ్డి.

**మోత్కూర్, ఆగష్టు 31, వెలుతురు :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుజులాపురం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ గట్టు వెంకటేశ్వర్ రావు ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి సత్యనారాయణ ఇన్చార్జి ఎంఈఓ మోత్కూరు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి.లక్ష్మి నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఔన్నత్యాన్ని కొనియాడారు. ఐదవ వార్డ్ కౌన్సిలర్ ఎం అనురాధ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమ సమాజ తొడ్పాటులో వారి జీవితాన్ని అంకితం చేస్తారని అన్నారు. వీరితోపాటు జడ్.పి.హెచ్.ఎస్ బుజిలాపురం ఏఏపిసి ఛైర్మన్ సి హెచ్ విజయలక్ష్మి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పీ వెంకటేశం



, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు భాస్కరాచారి , బుజిలాపురం మాజీ సర్పంచ్ అంజయ్య , పి ఆర్ టి యు మాసపత్రిక సబ్ ఎడిటర్ ధర్మారపు వెంకటయ్య , పిఆర్టియు మండల అధ్యక్షుడు గాద వెంకటేశ్వర్లు , యుటిఎఫ్ మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమేష్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుజలాపురం ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు బంధుమిత్రులు ఈ సభలో పాల్గొనడం జరిగింది.

## సన్న ధాన్యం బోనస్ కోసం రైతులు సెప్టెంబర్ 10 లోపు నమోదు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారిణి వి.కీర్తి.

**మోత్కూరు ఆగస్టు 31, వెలుతురు :** ప్రభుత్వం గుర్తించిన ఏడు సన్న ధాన్యం వరి రకాలకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ అందించనున్న నేపథ్యంలో రైతులు తప్పని సరిగా తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి వి.కీర్తి అన్నారు. సన్న ధాన్యం సాగు చేస్తున్న రైతులు విత్తనం కొనుగోలు చేసిన డీలర్ వద్ద పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్‌తో సంప్రదించి, సన్న ధాన్యం రకం, కొనుగోలు చేసిన విత్తన బస్తాల వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు.రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్నే విత్తనంగా ఉపయోగించినట్లయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించి సన్న ధాన్యం సాగు చేసినట్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 10 లోగా రైతులు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం గుర్తించిన సన్న ధాన్యం రకాల్లో BPT 5204, RNR 15048, KNM 1638, WGL 44, KNM 7715, HMT Sona, జైశ్రీరామ్ ఉన్నాయి. మోత్కూరు, అనాజిపూర్, పనకబండ, బిజిలాపురం రెవెన్యూ గ్రామాల రైతులు ఏఈఓ ఆర్.సింహ ప్రసాద్ (6305215765)ను, పాటిమట్ల, కొండగడప, సదర్శపూర్, దాచారం గ్రామాల రైతులు ఏఈఓ జి.సోమప్ప (6305215766)ను, దత్తపగూడెం, పాలడుగు, పొడిచేడు, ముసిపట్ల గ్రామాల రైతులు ఏఈఓ జి.కళ్యాణి (6305215776)ను సంప్రదించాలని తెలిపారు.

## డైనమిక్ ఎడ్యులీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న డాక్టర్ నాగరాజు నకిరేకంటి

- రామన్నపేట నాగార్జున స్కూల్ కరస్పాండెంట్. డాక్టర్ నాగరాజు




**రామన్నపేట వెలుతురు ఆగస్టు 31:** తెలంగాణ చౌరస్తా గ్లోబల్ ట్రింఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ది పార్క్,హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించిన వరల్డ్ బిజినెస్ సమ్మిట్ 2026,థీమ్ – ఎంపవర్,ఎడ్యుకేట్ ఎలివేట్ లో రామన్నపేట నాగార్జున స్కూల్ కరెస్పాండంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి 'డైనమిక్ ఎడ్యులీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు' జంగం సునీల్ కుమార్ రీజినల్ డైరెక్టర్ సీబీఎస్ఈ హైదరాబాద్ రీజియన్,ఐ ఎఫ్ ఎస్ చేతుల మీదుగా అందుకున్నారు. అని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విద్యారంగంలో విశిష్ట సేవలకు,విద్యార్థులకు నైతిక విలువలు పెంపు, సమాజాభివృద్ధి వైపు అడుగులు వేసేలా కృషి చేస్తున్నందుకుగాను ఈ అవార్డు అందుకున్నారన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఈ పురుషోత్తం జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ స్కిల్ బేస్డ్ విద్యాబోధన దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అలాగే విద్యార్థులకు చదువు పూర్తి చేసుకొని ఉద్యోగాలు పొందేలా స్కిల్స్ పెంపొందించాలని సూచించారు.

## కొమ్మాయిగూడెం గ్రామంలో ఇంకుడు గుంతల కు శంకుస్థాపన చేసిన సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి



**రామన్నపేట వెలుతురు ఆగస్టు 31:** గ్రామం కోమ్మాయిగూడెం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతల కార్యక్రమం లో భాగంగా కొమ్మాయిగూడెం 1 వ వార్డులో ఇంకుడు గుంతలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీర్పాల ఐలయ్య , వార్డు సభ్యులు అంబాల అశోక్, వీరమళ్ళ లింగస్వామి , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య , తండ వెంకటేష్, ఆకిటి వెంకటేష్, బాతరాజు దుర్గయ్య, వీరమళ్ళ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## SCERT 8వ తరగతి వర్క్ బుక్ రూపకల్పనలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శశి కుమార్ భాగస్వామ్యం

**మోత్కూర్,ఆగష్టు31, వెలుతురు :**




SCERT 8 వ తరగతి వర్క్ బుక్ రూపకల్పనలో భాగస్వామ్యం అయిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మేకల శశికుమార్ ను సోమవారం మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (SCERT) 2026–27 విద్యా సంవత్సరానికి రూపొందించిన 8వ తరగతి ఇంగ్లీష్ వర్క్‌బుక్‌లో ఆయన కంటెంట్ డెవలపర్‌గా భాగస్వామ్యమయ్యారు. ఈ వర్క్‌బుక్ రూపకల్పనలో శశికుమార్ మేకల కీలక పాత్ర పోషించడమే కాకుండా, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, విషయ పరిజ్ఞానం, అంతర్గత శక్తిని పెంపొందించే దిశగా రూపొందించిన 'Discover the Treasure Within "You" అనే కవిత వర్క్‌బుక్‌లోని 88వ పేజీలో ప్రచురితమైంది. విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలనే సందేశాన్ని ఈ కవిత ద్వారా ఆయన అందించారు. రాష్ట్రస్థాయి పాఠ్యాంశ రూపకల్పనలో తమ పాఠశాల ఉపాధ్యాయుడు భాగస్వామి కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో రాంప్రసాద్, శ్రీనివాస్, వెంకటయ్య, రవీందర్ రెడ్డి, రవికుమార్, వెంకటాచారి, ఆనంద్ కుమార్, లింగయ్య, ప్రవీణ్ కుమార్, వెంకట రమణ, వెంకటేశ్వర్లు, అశోక్, కవిత, స్వప్న, విమలమ్మ, ప్రణతి తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## NCD, HPV & Cancer Portalపై క్లస్టర్ స్థాయి సమీక్ష సమావేశం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:** హైదరాబాద్ జిల్లాలో ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచడంలో భాగంగా కాంటోన్మెంట్, శ్రీరాంనగర్, మలక్‌పేట్, నాంపల్లి క్లస్టర్లకు సంబంధించి క్లస్టర్ స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు.



**DM&HO హైదరాబాద్ డా. పుట్ల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యంగా:**

- **NCD Screening కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించి, స్క్రీనింగ్ కవరేజీని మెరుగుపరచాలని సూచించారు.**
- **HPV Vaccinationలో అర్హులైన వారికి వ్యాక్సినేషన్ కవరేజీని పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.**
- **Cancer Portalలో కేసుల నమోదు, రిజిస్ట్రేషన్ మరియు డేటా ఎంట్రీని మరింత మెరుగుపరచాలని సూచించారు.**

నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి 100% ప్రగతి సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్, క్లస్టర్ ఆఫీసర్స్, UPHC మెడికల్ ఆఫీసర్స్ మరియు Basti Dawakhana (BDK) మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని DM&HO డా. పుట్ల శ్రీనివాస్



## శుక్రవారం రోజు చండూరు మండల గోపా కమిటీ ఎన్నిక సమావేశం ను విజయవంతం చేయాలి...

**నల్లగొండ వెలుతురు ఆగస్టు 31:**



గోపా – గౌడ్ ఆఫీసియల్ & ప్రొఫెషనల్ అసోసియేషన్ చండూరు మండల కమిటీ ఎన్నిక సమావేశం శుక్రవారం రోజు తేదీ.04.09.26 రోజు ఉదయం 10.00 గంటలకు V.G గార్డెన్స్ నందు కలదు. ఈ సమావేశానికి అన్ని పార్టీల గౌడ ప్రజా ప్రతినిధులు & గౌడ మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని రకాల గౌడ ప్రభుత్వ ఉద్యోగులు అన్ని రకాల గౌడ ప్రైవేట్ ఉద్యోగులు & గౌడ ప్రభుత్వ, గౌడ ప్రైవేట్ టీచర్స్ మరియు గౌడ అడ్వకేట్ లు, గౌడ ఇన్స్యూరెన్స్ అడ్వైసర్ లు వివిధ రకాల గౌడ ప్రొఫెషనల్ మిత్రులు హాజరు అయ్యి ఈ సమావేశం విజయవంతం చేయవలసిందిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కారింగుల భిక్షమయ్య గౌడ్ (98661 83226), జిల్లా ఉపాధ్యక్షులు అయితగోని లాల్ బహదూర్ గౌడ్( +917842981089)గార్లు పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి: శ్రీ దంతూరి సైదులు గౌడ్, జిల్లా గోపా అధ్యక్షులు ప్రత్యేక అతిథి: వై . శ్రీనివాస్ గౌడ్ గారు జిల్లా ఫారెస్ట్ అధికారి గార్లు హాజరు అవ్వనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు పోలీసుల అవగాహన

- **అనుమానిత లింకులు, APK ఫైల్స్ ఓపెన్ చేయొద్దు...**
- **OTP, PIN, పాస్‌వర్డ్ వివరాలు ఎవరికీ చెప్పొద్దు: SI లవ కుమార్...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**
సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లవ కుమార్ సూచించారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో జహీరాబాద్‌లోని సిద్ధార్థ స్కూల్‌తో పాటు అల్లీపూర్ గ్రామంలో సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ లవ కుమార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వివిధ మార్గాల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడానికి అవగాహన, అప్రమత్తతే ప్రధాన మార్గమన్నారు.వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానిత లింకులు, APK ఫైల్స్‌ను ఓపెన్ చేయరాదని సూచించారు. ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.అలాగే.. "మీ కుమారుడు లేదా కుమార్తె అరెస్టయ్యారు, మా కస్టడీలో ఉన్నారు.. కేసు లేకుండా విడిచిపెట్టాలంటే డబ్బులు పంపండి" అంటూ సీబీఐ, ముంబై పోలీసులు, కస్టమ్స్, ఈడీ అధికారులమంటూ వచ్చే ఫోన్ కాల్స్‌కు భయపడవద్దని తెలిపారు. ఇలాంటి కాల్స్ సైబర్ మోసాల్లో భాగమై ఉండవచ్చని చెప్పారు.విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, OTP మోసాలు, సోషల్ మీడియా మోసాలపై వివరించారు. OTP, PIN, పాస్‌వర్డ్, క్రెడిట్ లేదా డెబిట్ కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ముఖ్యంగా వ్యక్తిగత, బ్యాంకింగ్ సమాచారాన్ని సోషల్ మీడియాలో బహిరంగంగా



ఉంచరాదన్నారు.పబ్లిక్ వైఫైని అవసరం లేకుండా ఉపయోగించవద్దని, ఒకవేళ ఉపయోగించినా బ్యాంకింగ్ లావాదేవీలు చేయకూడదని సూచించారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డు లావాదేవీలను తరచూ పరిశీలిస్తూ అనధికారిక లావాదేవీలు జరిగితే వెంటనే గుర్తించాలని తెలిపారు.ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ లవ కుమార్ సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.




# సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన

- **విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ వినయ్‌కుమార్**

**జహీరాబాద్ వెలుతురు, ఆగస్టు 31:**
సంగారెడ్డి జిల్లా చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దనసిరి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చిరాగ్‌పల్లి ఎస్ఐ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ వంటి వివరాలను అపరిచితులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా, మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని టోంగ్‌లిట్ ఆటోమోటివ్ కంపెనీలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల



వినియోగం వల్ల కలిగే అనర్థాలను ఉద్యోగులు, యువతకు వివరించారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వినయ్‌కుమార్ సూచించారు.



# విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

- **OTP, PIN, పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పొద్దు...**
- **జహీరాబాద్ రూరల్ ఎస్ఐ రాజేందర్ రెడ్డి...**

**జహీరాబాద్ వెలుతురు, ఆగస్టు 31:**




సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ రూరల్ ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు. రంజోల్ గ్రామంలోని TGSWREIS పాఠశాలలో సోమవారం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫేక్ లింకులు, OTP మోసాలు, సోషల్ మీడియా మోసాలు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లపై అవగాహన కల్పించారు. OTP, PIN, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. తెలియని లింకులను క్లిక్ చేయకుండా సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని తెలిపారు. ఆన్‌లైన్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని ఎస్ఐ సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుని తమ కుటుంబ సభ్యులకు కూడా సమాచారం అందించాలని కోరారు.

### కాంగ్రెస్ 1000 రోజుల
# వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి

- **సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు నిరసన కార్యక్రమాలు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కౌన్సిలర్ అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశ మై కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాణిక్ రావు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 నుంచి 10 వరకు జరిగే నిరసనల్లో బీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని




విజయవంతం చేయాలని కోరారు.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

**నవంబర్ నెలలో ఖాళీ కానున్న గవర్నర్ కోట మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న కు అవకాశం కల్పించాలి గత 30 సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా**



**పోరాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలికాంగ్రెస్,బిఆర్ఎస్,బిజెపి,ఎంఐఎం పార్టీలు సహకరించాలనీ తెలంగాణ బీసీ సంఘాల విజ్ఞప్తి బీసీ కుల సంఘాల జేఏసీ**

# దిడ్గి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

- **లబ్ధిదారుల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలతో సొంతింటి కల సాకారం....**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం దిడ్గి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన నర్సమ్మ భానుమూర్తికి మంజూరైన ఇందిరమ్మ ఇంటిని జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ



ఇల్లు పూర్తి కావడంతో లబ్ధిదారు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు సొంత ఇల్లు కల్పించినందుకు ప్రభుత్వానికి, సంబంధిత ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దిడ్గి గ్రామ సర్పంచ్ జగదాంబ సోమశేఖర్, డిప్యూటీ సర్పంచ్ సురేష్ కుమార్, వార్డు సభ్యులు ప్రకాష్, మాజీ వార్డు సభ్యులు నారాయణ, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల పాలనలో ఉద్ధరించిందేమీ లేదు.!?

- **కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు.. ప్రజా వ్యతిరేక పాలన....**
- **బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 31:**
కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని, ఆరు గ్యారెంటీలు , 420 హామీలు నీటి మూటలు అయ్యాయని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ 'ప్రజా పాలన' పేరుతో పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగిస్తుందని ఆయన మండిపడ్డారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు వాగ్దానాలు చేసిందని , ముఖ్యంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు పూర్తిగా నీటి మూటలయ్యాయని విమర్శించారు. ఆ హామీల ను అరకోర గా అమలు చేసి నేడు పూర్తిగా గాలికొదిలేశారని మండిప డ్డారు. ప్రస్తుతం కొత్తగా రాష్ట్రంలో 22-ఏ చట్టాన్ని తీసుకువచ్చి , భూ యజమానుల ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందని ఫైర్ అయ్యారు. ముఖ్యంగా సొంత భూమి హక్కుదారులను కూడా ఇబ్బంది పెట్టేలా వారి భూములను నిషేధిత 22-ఏ జాబితాలో చేర్చ డం ద్వారా ప్రభుత్వం రైతులను, సామాన్య ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం దారుణమన్నారు. నిరుద్యోగ భృతి నీ గాలికి వదిలేసి, యువ డిక్లరేషన్ అటకెక్కించి , .విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రి యంబర్స్మెంట్ బకాయిల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానంగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకుండా ప్రభుత్వం వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని, దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం



చేశారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల్లోనూ తీవ్ర అసంతృప్తి ఉందని ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు .రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు ఇలా ఏ వర్గాన్ని చూసినా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. రుణ మాఫీ, భృతి వంటి హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని తెలిపారు. కాంగ్రెస్ పాలన పూర్తిగా స్వార్థ ప్రయోజనాలే లక్ష్యంగా, అధికారమే పరమావధిగా కొనసాగుతుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టి, కేవలం ప్రతిపక్షాలపై కక్షసాధింపు చర్యలకే ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. ఇది ప్రజా పాలన కాదు, పక్కా ప్రజా వ్యతిరేక పాలన అని ఘాటుగా విమర్శించారు..రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను, వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని , . ప్రజల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేసి, గత బిఆర్ఎస్ మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు.

# కొత్తపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు ఘన స్వాగతం.. సన్మానం

**కరీంనగర్ వెలుతురు ఆగస్టు 31:**
బీజేపీ రాష్ట్ర పార్టీ సమావేశం నిమిత్తం సోమవారం రోజున హైదరాబాద్‌కు బయలుదేరిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశంకు కొత్తపల్లి మండల బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా కొత్తపల్లి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామంలోని బూత్ అధ్యక్షులు, పోలింగ్ బూత్ బాధ్యులు, కార్యకర్తలతో సమావేశమైన జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం .. పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతంపై చర్చించి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,



బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ ,బీజేపీ తిమ్మాపూర్ మండల మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి, జిల్లా నాయకులు గుంజేటి శివకుమార్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ ,కొత్తపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు మార్క శ్రీనివాస్ బీఎల్-2 బాధ్యులు గడ్డం లక్ష్మణ్, మార్క శ్రీకాంత్, జెల్ల విజయ్, నోముల మల్లేష్, దుంబాల నారాయణ పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమానికి రామ్‌లీలా మైదానానికి చేరుకున్న సంగారెడ్డి జిల్లా సీపీఐ ప్రతినిధులు

- **పార్టీ ఎంపీ పి. సంతోష్‌కుమార్‌తో భేటీ...**
- **దర్గా వద్ద సయ్యద్ మొహియుద్దీన్ ఆరోగ్యానికి ప్రత్యేక ప్రార్థనలు...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**
కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చలో ఢిల్లీ' కార్యక్రమంలో పాల్గొనేందుకు సంగారెడ్డి జిల్లా నుంచి సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను పార్టీ నాయకులు పర్యవేక్షించారు.రామ్‌లీలా మైదానంలో కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన సయ్యద్ జలాలుద్దీన్, సీపీఐ ఎంపీ పి. సంతోష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సభా వేదిక ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర సీపీఐ నాయకత్వంతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఈటీ నరసింహ, తక్కెళ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు బాల నరసింహ, శంకర్‌తో పాటు సంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు ఏర్పాట్ల పర్యవేక్షణలో పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, ఢిల్లీలో పర్యటిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ పార్టీ కార్యకర్తలతో కలిసి హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా దర్గాను సందర్శించారు. దర్గాలోని మజార్‌పై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా పరిసరాల్లోని నిరుపేదలకు ఆర్థిక సహాయం అందజేశారు.జహీరాబాద్ పట్టణానికి చెందిన మాజీ బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు సయ్యద్ మొహియుద్దీన్ ఆరోగ్యంగా కోలుకోవాలని మజార్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు సయ్యద్ జలాలుద్దీన్ తెలిపారు. జహీరాబాద్‌లో



ప్రజల కోసం సయ్యద్ మొహియుద్దీన్ నిస్వార్థంగా సేవలు అందించారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని అన్నారు. ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో అశోక్, సయ్యద్ తాజుద్దీన్, మొయిన్, అరవింద్, సుందర్ తదితర సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొమ్మపూర్ ఇసుక ర్యాంప్‌లో అక్రమ వసూళ్లు

- లారీ యజమానుల ఆవేదన
- లోడింగ్ పేరుతో ఇసుక ర్యాంప్ కాంట్రాక్టర్లు రూ.2,500 వసూలు చేస్తున్నారని లారీ యజమాని ఆరోపణ

**వెలుతురు మహాదేవ్‌పూర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆగస్టు 31:**

మహాదేవ్‌పూర్ మండలంలోని బొమ్మపూర్ ఇసుక ర్యాంప్‌లో లోడింగ్ పేరుతో ఒక్కో ఇసుక లారీ నుంచి రూ.2,500 అక్రమంగా వసూలు చేస్తున్నారని లారీ యజమానులు ఆరోపిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లారీ యజమానుల కథనం ప్రకారం, డబ్బులు చెల్లించిన లారీలకే వెంటనే లోడింగ్ చేస్తుండగా, డబ్బులు ఇవ్వని లారీలను గంటల తరబడి వేచి ఉండేలా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ అక్రమ వసూళ్లు స్టాక్ యార్డ్ ఇన్‌చార్జి కనుసన్నల్లోనే జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.లారీ యజమాని రొండి సత్యం తెలిపిన వివరాల ప్రకారం, టీజీఎండీసీ పేరుతో రూ.15,650 డీడీ తీసుకుని బొమ్మపూర్ ఇసుక ర్యాంప్‌కు లోడింగ్ కోసం వెళ్లారు. డీడీలో "లోడింగ్‌కు ఎలాంటి అదనపు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే టీజీఎండీసీ టోల్-ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయండి" అని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, అక్కడ రూ.2,500 డిమాండ్ చేశారని ఆయన ఆరోపించారు.డబ్బులు ఇచ్చే వరకు తన లారీకి లోడింగ్ చేయకుండా గంటల తరబడి వేచి ఉంచి ఇబ్బందులకు గురిచేశారని, చివరకు రూ.2,500 చెల్లించిన తర్వాత మాత్రమే లోడింగ్ చేశారని రొండి సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై టీజీఎండీసీ టోల్-ఫ్రీ నంబర్‌కు మరియు భూపాలపల్లి జిల్లా ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని లారీ యజమానులు ఆరోపిస్తున్నారు.

**లారీ యజమానుల డిమాండ్లు**

- బొమ్మపూర్ ఇసుక ర్యాంప్‌లో జరుగుతున్న రూ.2,500 అక్రమ వసూళ్లపై తక్షణ విచారణ చేపట్టాలి.
- అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లు, సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- టీజీఎండీసీ అధికారులు ఫిర్యాదులను ఎందుకు పట్టించుకోవడం లేదో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి.



- ఏసీబీ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.

"ఇసుక ర్యాంప్‌లలో అక్రమ వసూళ్లను అరికట్టాల్సిన అధికారులు మౌనం ఎందుకు? ఈ మౌనం దేనికి సంకేతం?" అని లారీ యజమానులు ప్రశ్నిస్తూ, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో ఆఫీస్ ముందుధర్నా

- అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు
- ప్రజా సమస్యలు పరిష్కరించాలి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 31:**

ఇబ్రహీంపట్నం సిపిఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయం ముందుధర్నాని ర్వహించి అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు ఈసందర్భంగా సిపిఎం జిల్లా కా ర్యదర్శి వర్గసభ్యులు సామెల్ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రజాప్రతి నిధులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు2007 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం నాగన్ పల్లి దండుమైలారం కొంగరకలాన్ గ్రామంలో ఇంటి పట్టాలు పొందిన వారికి ఇంటి స్థలం చూపించాలన్నారు రామోజీ ఫిలిం సిటీ ఆక్రమించిన ఇళ్లస్థలాల భూములను వెంటనే పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు దండుమైలారం తులేకలాన్ గ్రామాల్లో ఉన్న గ్రామ కంఠ భూమిని సర్వే చేసి ఇళ్లస్థలాలకు కేటాయించాలన్నారు పోల్కంపల్లి సర్వే నెంబర్ 278 లోని రైతులకు రై తు భరోసా ఇవ్వాలి దండమైలారం హఫీజ్ పురలో సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలి కప్పపహాడ్ గ్రామంలోని 98 ఎకరాల మిగులు భూమిని పేదల కు పం చాలి పరిశ్రమల కోసం భూసేకరణలో భూ ములు కోల్పోయిన ఎలిమినేడు రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వాలి నిషేధిత జాబితాలో ఉన్నప్రభుత్వ భూములకు పట్టాపాస్ బుక్లు ఇచ్చి రైతుభరోసా రైతుబీమా ఇవ్వాలన్నారు.రేషన్ షాపులో బియ్యంతో పాటు కందిపప్పు శనగపప్పు పెసర పప్పు మంచి నూనె కోడిగుడ్లు మిల్లెట్స్ చక్కెర చింతపండు పసుపు కారంపొడిఉప్పు కొ బ్బరినూనె వంటి14రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రజాసమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరా ములు జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య జగన్ మండలకమిటీ సభ్యులు తులసిగారి నరసింహ వెంకటేష్, ప్రభుదాస్ ఆమ నగంటి నరసింహ ఆనంద్ గూడేటి జంగయ్య లింగస్వామి రమేష్ శాఖా కార్యదర్శులు పందియా దయ్య కరుణాకర్ రెడ్డి గూడేటి వెంకటేష్ విగ్నేష్ యా ద గి రి నాయకులు అశోక్ నిట్టు నరసింహ పాల్గొన్నారు.




# దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

- డిజిటల్ లైబ్రరీ, పోటీ పరీక్షల కోచింగ్‌కు ప్రతిపాదనలు
- ట్రాన్స్‌జెండర్లకు వైద్యం, గుర్తింపు కార్డులు.. ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టి
- దివ్యాంగులకు ప్రేమ, ఆప్యాయతతో సేవలందించాలి.
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 31:**

దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వారికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా సమగ్ర చర్యలు చేపట్టాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల పట్ల అధికారులు, సిబ్బంది మానవతా దృక్పథంతో ప్రేమ, ఆప్యాయతతో వ్యవహరించాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు దోహదపడే కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సోమవారం పిడబ్ల్యుడి, ట్రాన్స్‌జెండర్, సీనియర్ సిటిజన్స్ శాఖలపై మంత్రి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.శాఖల వారీగా అమలవుతున్న కార్యక్రమాలు, సంస్థల నిర్వహణ, మౌలిక వసతులు, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై మంత్రి సమీక్షించారు.దివ్యాంగుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను మెరుగుపరచాలని మంత్రి ఆదేశించారు.ప్రస్తుత వర్షాకాలం, రానున్న చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట వేడి నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంరక్షణ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ భవనాలకు తరలించాలి**

దివ్యాంగుల పాఠశాలలు, సంస్థల్లో ఎన్ని ప్రభుత్వ భవనాల్లో.. ఎన్ని ప్రైవేటు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో వివరాలు సేకరించాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్న ప్రాంతా ల్లో ప్రైవేటు భవనాల్లో కొనసాగుతున్న సం స్థలను గుర్తించి, సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమ న్వయం చేసుకుని ప్రభుత్వ భవనాలకు తరలించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఔట్‌సో ర్సింగ్ సిబ్బందికి ప్రతినెలా వేతనాలు ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ**

ఉన్నత విద్యను అభ్యసించే, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా డిజిటల్ లైబ్రరీ, ఆధునిక సాంకేతిక సదుపాయాలు, కోచింగ్ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. ఇందుకు అవసరమైన సమగ్ర ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు .దివ్యాంగులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కొత్త ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు పొందేందుకు సంబంధిత ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. దివ్యాంగులకు గతంలో అందించిన వాహనాల వినియో గం పై సమీక్షించిన మంత్రి, జిల్లాల వారీగా ఇంకా అవసరమైన ఎలక్ట్రిక్ వాహనాల వివరాలను సేకరించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. 'నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, ఆ పథకం ప్రయోజనాలు మరింత మందికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



**ట్రాన్స్‌జెండర్లకు వైద్య భరోసా**

ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న వైద్యపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారికి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్సలు, ఆరోగ్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అర్హులైన వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచిం చారు.ఇప్పటికే పోలీసు, మెట్రో తదితర విభాగాల్లో ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. ట్రాన్స్జెండర్ ల విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఇతర ప్రభుత్వ శాఖల్లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలను గుర్తించాలని సూచించా రు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వారికి స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ అందించడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన దిశగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు రూ పొందించాలని ఆదేశించారు.దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లు, సీనియర్ సిటిజన్లకు సంబంధించిన శాఖాపరమైన సమస్యలు, పెండింగ్ అంశాలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

దివ్యగులకు సంబంధించి ప్రతి పథకం, కార్యక్రమం లబ్ధిదారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చేలా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో పిడబ్ల్యుడి, ట్రాన్స్‌జెండర్, సీనియర్ సిటిజన్స్ శాఖ కార్యదర్శి శృతి ఓజా, డిజేబుల్ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్ సత్యనారాయణ , ఓ ఎస్ డి వై. జే.విజయ్ కుమార్ , ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు, పాల్గొన్నారు.




# PC & PNDT చట్టం అమలుపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

హైదరాబాద్ జిల్లాలో Pre-Conception and Pre-Natal Diagnostic Techniques (PC & PNDT) Act అమలు తీరుపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి కమీటి చైర్మన్ డా. పుట్ల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో PC & PNDT చట్టం అమలు, సంబంధిత కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. భ్రూణ లింగ నిర్ధారణ మరియు లింగ వివక్షను అరికట్టడం, చట్ట నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం వంటి అంశాలపై చర్చించారు.PC & PNDT చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ, ఆడ శిశువుల సంరక్షణ, లింగ సమానత్వం మరియు బాలికల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని డా. పుట్ల శ్రీనివాస్ గారు సూచించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీత, జెనెటిక్స్, డాక్టర్ అరుణ్ కుమార్ పీడియాట్రిషన్ ,. ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్పిహెచ్వోలు పాల్గొన్నారు."బేటీ బచావో – బేటీ పడావో" స్ఫూర్తితో బాలికల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులతో సచివాలయం ముట్టడిస్తాం

- బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ బొక్క బాల్‌రెడ్డి హెచ్చరిక

**వనపర్తి వెలుతురు ఆగస్టు 31:**

రాష్ట్రంలో నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ, బీజేవైఎం సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో ఒకరోజు నిరాహార దీక్ష నిర్వహించారు. బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అరవింద్ నేతృత్వంలో జరిగిన ఈ దీక్షకు బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ బొక్క బాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మద్దతు పలికారు.

**ప్రధాన అంశాలు & డిమాండ్లు:**

**రూ.15 వేల కోట్ల బకాయిలు:**

రాష్ట్రంలో సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వల్ల లక్షలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారింది.

**సర్టిఫికెట్లు బంద్ — ఉద్యోగాలు దూరం:**

ఫీజులు అందక కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లను నిలిపివేయడంతో విద్యార్థులు ఉన్నత విద్యకు, ఉద్యోగావకాశాలకు దూరమవుతూ తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.



**సచివాలయ ముట్టడి హెచ్చరిక:**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం వెంటనే మానాలి. బకాయిలు తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి సచివాలయాన్ని (సెక్రటేరియట్) ముట్టడిస్తాం.

**ప్రైవేట్ కళాశాలల లెక్చరర్ల సంఘం మద్దతు:**

గత మూడు నెలలుగా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై బీజేపీ వరుస పోరాటాలు చేస్తోందని ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు (వినోద్ కుమార్, రమేష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లికార్జున్ తదితరులు)

ఈ దీక్షకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి, మున్నూరు రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి-విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాహ్య మూల్యాంకనము అనేది మతిలేని చర్య

- అనవసర ప్రయోగాలతో విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టవద్దు
- బాహ్య మూల్యాంకన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని బిహెచ్ఎస్ఎస్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సమ్మేటివ్ అసెస్ మెంట్ (ఎస్ఏ1, ఎస్ఏ2) పరీక్షల సమాధాన పత్రాలను ఇతర బడుల టీచర్లతో మూల్యాంకనం చేయించడాన్ని పునరాలోచించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) కోరుతున్నది. ఆ మేరకు స్వయంగా విద్యామంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి గారికి, విద్యాశాఖ కార్యదర్శి గారికి లేఖలు పంపడం జరిగిందని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల్లో పారదర్శకత పేరుతో విద్యాశాఖ తీసుకొచ్చిన ఈ విధానం టీచర్ల నిజాయితీని శంకించేలా ఉందని, కొత్త విధానము ప్రవేశపెట్టే ముందు స్టేక్ హోల్డర్స్ తో ఎలాంటి సంప్రదింపులు చేయ కుండా ఏకపక్షంగా అమలుచేస్తామనడం అర్థరహితమైన చర్య అని, ముందుగా విద్యా వేత్తలు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, బాలల హక్కుల సంఘాలతో సమగ్రంగా చర్చించిన అనంతరమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ బాహ్య మూల్యాంక నం అనేది ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేస్తున్న సిసిఇ పద్ధతికి పూర్తిగా వ్యతిరేకమైందని భావిస్తున్నామని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. విద్యార్థులకు భయంలేని అభ్యసన వాతావరణం కల్పించడమే సిసిఇ ముఖ్య ఉద్దేశ్యం. అలాంటప్పుడు ఈ బాహ్య మూల్యాంకన విధానం ఎవరి ప్రయోజనాల కోసం ? అని వారు ప్రశ్నించారు. విద్యార్థికి పాఠాలు చెప్పేందుకు, హాజరు వేయడానికి, విద్యార్థుల ప్రగతిని గమనించేందుకు అర్హుడైన టీచర్.. పేపర్ దిద్దడానికి మాత్రం అర్హుడు కాడా? అని వారు ప్రశ్నించారు. తొమ్మిదో తరగతి వరకు నాన్ డిటెన్షన్ విధానం అమల్లో ఉన్నందున పరీక్షల ఫలితాల ఆధారంగా టీచర్లను బాధ్యులను చేయడం సరికాదని, శిక్షణలు, ప్రాజెక్టులు, రిపోర్టులు పంపడంతో ఇప్పటికే ఉపాధ్యాయులకు ఈ బాహ్య మూల్యాంకనం అమలు చేస్తే దాదాపు 10 కోట్ల నిధులు అవసరం అవుతాయని నిన్న దినపత్రికల్లో పాఠశాల విద్యాసంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం రోజున పెట్టిన స్కూళ్ల ఫోటోల్లో ఈ విషయం బహిర్గతమైంది. ఈ 10 కోట్లతో ముందు స్కూళ్లను బాగుచేయండి. పుండొక చోట ఉంటే మందొక చోట



పెడితే ఏం లాభం. అర్థం లేనీ బాహ్య మూల్యాం కనం విధానాలు మానుకొని స్కూళ్లను బాగుచేసి పనులు చేయాలని బాలల హక్కుల సంక్షేమ సం ఘం(బిహెచ్ఎస్ఎస్) విద్యాశాఖ అధికారుల ను కోరుతుంది. విద్యాబోధన చేసిన ఉపా ధ్యాయదే ఇప్పటివరకు విద్యార్థుల సమాధానపత్రలు మూల్యాంకనం చేస్తున్నారు. దానితో విద్యార్థి ఏ అంశంలో వెనుకబడ్డాడో పాఠం చెప్పిన టీచర్ కు తెలుస్తుంది కదా! ఈ కనీస అవగాహన వీళ్ళకు లోపించిందా? పేపర్లు దిద్దేందుకు టీచర్లు ఇతర బడులకు వెళ్తే పిల్లల కు పాఠాలు చెప్పేదెవరు. .

**ఇంజమూరి రఘునందన్,**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్)**

## హుస్నాబాద్ ఉమ్మాపూర్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల బాలుర, బాలికల హాస్టల్స్ నూతన భవనాలకు  శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్




**సిద్దిపేట జిల్లా వెలుతురు ఆగస్టు 31:**

ఒక్కో హాస్టల్ కి  7.28 కోట్ల రూపాయల చొప్పున మొత్తం 14.56 కోట్ల రూపాయల వ్యయంతో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ బాలుర & బాలికల హాస్టల్ కి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న  మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వీసీ ఉమేష్ కుమార్ , రిజిస్టార్ , ప్రిన్సిపల్ , క్లన్సిలర్ లు , మార్కెట్ కమిటీ చైర్మన్ లు , సర్పంచ్ లు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ కి ఏదైనా యూనివర్సిటీ వస్తె బాగుండు అనే మాట వ్యక్తం చేశారు..

- **అప్పుడు వెంటనే హుస్నాబాద్ కి ఇంజినీరింగ్ కాలేజీ కావాలని ప్రతిపాదనలు చేశాం**
- **పెద్దపల్లి కీ ముఖ్యమంత్రి గారు వచ్చినప్పుడు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కి ఎల్ఎల్బి , ఎల్ఎల్ఎం, ఫార్మసీ**
- **కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజీ అడగగానే ముఖ్యమంత్రి గారు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు.**
- **ముఖ్యమంత్రి గారు ప్రకటించిన కాలేజీ లను పట్టుదలతో మంజూరు చేసుకున్నాం..**
- **కేబినెట్ లో ఇంజనీరింగ్ కాలేజీ అప్రూవల్ చేసుకొని, స్థలం అప్రూవల్ చేసుకొని భవనాలకు నిధులు మంజూరు చేసుకున్నాం..**
- **ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు శంకుస్థాపన చేసుకున్నాం..**
- **ఇప్పుడు హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేసుకున్నాం**
- **మొదటి సంవత్సరంలో 240 మంది విద్యార్థులకు 60 మంది చేరితే సైకిళ్లు ,ల్యాప్ టాప్స్ అందించాం..**
- **మంచి నాణ్యమైన విద్య ప్రమాణాలు అందించడం కోసం రాజకీయ జోక్యం లేకుండా చూసుకున్నాం**

- **ఇప్పుడు సెకండ్ ఇయర్స్ లో 120 మంది చేరారు.**
- **ఐటీ లో జీరో ఉంటే 175 కి చేరింది..**
- **మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్స్ లు తీసుకొస్తాం..**

**ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలు వేగంగా నిర్మిస్తున్నాం..**

- **సైదాపూర్ లో మరో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ రాబోతుంది..**
- **ఇప్పటికే ఏటీసీ కి శంకుస్థాపన**





- **వచ్చే విద్యా సంవత్సరం లోపు స్ట్రెంత్ ఫుల్ అవుతుంది..**
- **ఇప్పటికే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నాం..**
- **ఈరోజు భవనాలకు శంకుస్థాపన చేసుకున్నాం**
- **కాలేజ్ హాస్టల్ లోనే లైబ్రరీ పెట్టిస్తాం..**
- **విద్యార్థులు బాగా చదువుకోవాలి మీకు ఏ సమస్య ఉన్నా స్థానిక ఎమ్మెల్యే గా కాకుండా మీకు గార్డియన్ గా ఉంటా..**
- **త్వరలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల కు రెండు బస్సులు రాబోతున్నాయి**
- **ఎవరైనా దాన గుణం ఉన్నవారు విద్యార్థులకు ల్యాప్ టాప్ లు ఇవ్వడం..బస్ వచ్చే వరకు ఇంకా ఏదైనా రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్న**
- **కోహెడ తంగలపల్లి లో యంగ్**

**చేసుకున్నాం..**

- **భీమదేవరపల్లి మండలంలో  నవోదయ స్కూల్ రాబోతుంది**
- **చిగురు మామిడి లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాబోతుంది..**
- **ఎల్కతుర్తి బాసర ట్రిపుల్ ఐటీ బ్రాంచ్ రాబోతుంది..**
- **హుస్నాబాద్ కబడ్డీ అకాడమీ వస్తుంది..**
- **మంచి స్పోర్ట్స్ స్టేడియం నిర్మిస్తాం..**
- **పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం.. పక్కనే అర్బన్ ఫారెస్ట్ పార్క్..ఎల్లమ్మ చెరువు బ్యూటిఫికేషన్ చేస్తున్నాం..**
- **మీరు మంచి ర్యాంకులు తెచ్చుకోవాలి.. మౌలిక సదుపాయాలు నేను కల్పిస్త..**
- **విద్యా బోధనలో అకడమిక్ సైడ్ లో చిన్న లోటు ఉన్న వైస్ చాన్సలర్ బాధ్యత..**
- **మీకు ఏ సమస్య ఉన్న ఎడ్యుకేషన్**

**గార్డియన్ ఆయన దృష్టికి తీసుకుపోండి**

- **మంచి మార్కులు సాధించాలి..అందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలి**
- **భవన నిర్మాణాలు ఏడాది లోపు పూర్తి చేస్తామని వాళ్లు హామీ ఇచ్చారు..**
- **నియోజకవర్గంకి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తాం..**
- **ఎల్లమ్మ చెరువు గ్లాస్ బ్రిడ్జి విస్తృత ప్రచారం కావడం వల్ల విజిటర్స్ చాలా మంది వస్తున్నారు..**
- **పందిళ్ల  నుండి ఎల్లమ్మ చెరువు ..మల్లె చెట్టు చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వైపు రోడ్డు నిర్మిస్తాం..**
- **విద్య ,వైద్యం ,వ్యవసాయానికి**

**ప్రాధాన్యత ఇస్తున్నాం..**

- **నేను విద్యార్థి నాయకుడిని కాబట్టి ఇక్కడికి ఇంజనీరింగ్ కళాశాల వచ్చింది..**
- **మీరు ఇక్కడి నుండి జాబ్ తోనే బయటకు పోవాలి**
- **ఇంజనీరింగ్ కాలేజీ కి అప్రోచ్ రోడ్డు వేస్తున్నాం.. ఆటోమేటిక్ గా స్ట్రీట్ లైట్స్ వస్తాయి..**
- **పోతారం నుండి ఇక్కడికి నాగారం మీదుగా కూడా  స్ట్రీట్ లైట్స్  వేస్తున్నాం..**

హుస్నాబాద్ ప్రాంతానికి సంబంధించిన విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలి.. రేపటి భవిష్యత్ లో మంచి ప్లేస్ మెంట్ వస్తాయి..ఉద్యోగ అవకాశాలు వస్తాయి..



# వెయ్యి రోజుల పాలనలో తెలంగాణలో సంస్కరణల జోరు

- **ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో ముందుకు.. మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అనేక అభివృద్ధి, సంస్కరణ కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2023 డిసెంబర్ 3న ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.12,075 కోట్ల విలువైన ప్రయోజనం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 580 మండలాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే దిశగా చర్యలు చేపట్టామని, మహిళా సంఘాలను ఆర్టీసీ బస్సుల నిర్వహణలో భాగస్వాములను చేసి ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు. వాహన సారథి, ఈవీ, స్క్రాప్ పాలసీలతో పాటు చెక్‌పోస్టుల రద్దు వంటి సంస్కరణలతో రవాణా శాఖను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని పేర్కొన్నారు.బీసీ సంక్షేమ శాఖలో గురుకులాలు, హాస్టళ్లలో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. కోహెడ, తంగళ్లపల్లి వంటి ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల నిర్మాణం చేపడుతున్నామని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు, రుణమాఫీ కోసం సుమారు రూ.20 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.35 వేల కోట్లు వెచ్చించినట్లు వివరించారు.వెయ్యి రోజుల పాలనలో సుమారు 72 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, 16 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు అందించామని తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60,487 కోట్ల బ్యాంకు లింకేజీ, రూ.1,900 కోట్ల వడ్డీ రాయితీ అందించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, నియోజకవర్గానికి 5,500 ఇళ్ల చొప్పున నిర్మాణాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సంక్షేమం అనే ఐదు ప్రధాన అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించి ముందుకు సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ ఆదాయ మార్గాలను పెంచుకుంటూ మిగిలిన హామీలను కూడా దశలవారీగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.

### గౌరవెల్లి కాలువలు త్వరగా పూర్తి చేసి నీళ్లిస్తాం

గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, రైతుల సహకారంతో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలను త్వరగా పూర్తి చేసి సాగునీరు అందించే బాధ్యత తమ ప్రభుత్వానిదేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారుల సహకారంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.'పల్లె పల్లెకు పొన్నమన్న.. పల్లె పల్లెలో ప్రజాపాలన' కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ స్థానిక సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని పనులు చేపడతామని పేర్కొన్నారు.హుస్నాబాద్‌లో పరిశ్రమలు, ఎంటర్‌టైన్‌మెంట్, పర్యాటక రంగాల అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. ఎల్లమ్మచెరువు వద్ద అర్బన్ ఫారెస్ట్, విద్యారంగంలో యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ కాలేజీ, వైద్య రంగంలో 200 పడకల ఆస్పత్రి, పీజీ కాలేజీ వంటి ప్రాజెక్టులను తీసుకువస్తున్నామని చెప్పారు. కరీంనగర్, అక్కన్నపేట వైపు నాలుగు లైన్ల రహదారుల అభివృద్ధితో పాటు అక్కన్నపేట మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఒక్క ఎకరం భూమి కూడా బీడుగా ఉండకూడదన్నదే తన లక్ష్యమన్నారు. రైతులు పంటలతో పాటు ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు.అభివృద్ధి పనులకు శాంక్షన్లు తీసుకొచ్చి, వాటిని అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రి, ఇంజనీరింగ్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ కాలేజీ, నాలుగు లైన్ల రహదారులు, అర్బన్ ఫారెస్ట్, ఎల్లమ్మచెరువు తదితర పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, మిగిలిన పనులను కూడా వేగవంతం చేసి త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

- త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవెళ్ళి ప్రాజెక్ట్ సందర్శన
- గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణకు రూ.250 కోట్లు విడుదల
- త్వరలో కాలువల పనులకు టెండర్ ప్రక్రియ ..20 ఏళ్ల తర్వాత రైతులకు పరిహారం
- కట్కూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం
- 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం
- కట్కూరు - కన్నారం రోడ్డు విస్తరణకు ప్రాధాన్యత - మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట జిల్లా, వెలుతురు ఆగస్టు 31:**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి అక్కడి కక్కడే పరిష్కార మార్గాలు చూపించడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలో నిర్వహిస్తున్న "పల్లె పల్లెకు పొన్నం అన్న – పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా కట్కూరు గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణకు మందులు వేశారు. జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ ప్రజల నుంచి వ్యక్తిగత, సామూహిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- కట్కూరు గ్రామంలో ప్రజా పాలన ద్వారా భారీగా లబ్ధి
- ప్రజా పాలన ప్రభుత్వంలో కట్కూరు గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా భారీగా ప్రయోజనం చేకూరిందని మంత్రి తెలిపారు.
- గ్రామంలో 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో చాలా వరకు నిర్మాణం పూర్తయిందని, త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరుగుతుందని తెలిపారు.
- 464 చేయూత పెన్షన్లకు రూ.10.19 లక్షలు విడుదల చేస్తున్నారు.
- గృహజ్యోతి పథకం ద్వారా 590 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.46.60 లక్షల మేర లబ్ధి చేకూరింది.
- మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ ద్వారా 439 కుటుంబాలకు రూ.6.53 లక్షలు విడుదలయ్యాయి.
- 890 మంది మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.29.46 లక్షలు అందించారు.
- 112 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ.133.50 కోట్లు మంజూరయ్యాయి.
- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామంలోని 4 వీవో సంఘాలకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్లు చొప్పున, 13 రకాల వస్తువులతో అందించారు.
- 1,060 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.
- 274 మంది రైతులకు రూ.2.16 కోట్ల రైతు రుణమాఫీ లబ్ధి చేకూరింది.
- 707 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.92.35 లక్షలు విడుదలయ్యాయి.
- రైతు భీమా కింద 7 మంది రైతు కుటుంబాలకు రూ.35 లక్షల చెక్కులు అందించారు.
- 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందించారు.
- 196 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.



- రేషన్ కార్డుల్లో 270 మంది కొత్త పేర్లు నమోదు చేశారు.
- గ్రామంలోని 1,139 రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు.

**కట్కూరు అభివృద్ధికి ప్రాధాన్యత**

కట్కూరు మండలంలోనే పెద్ద గ్రామమని, సుమారు 5 వేల జనాభా, 3 వేల ఓటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. గ్రామం నుంచి సుమారు 130 మంది జవాన్లు దేశ సేవలో ఉండటంతో కట్కూరును "జవాన్ కట్కూరు"గా పిలుచుకుంటారని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్ కోడముంజ బాలరాజు కోరిన మేరకు గ్రామంలోని ఇప్పటికే మంజూరైన సీసీ రోడ్లు, వీవో భవనం, అంగన్వాడీ భవనాల పనులను వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు. కట్కూరు నుంచి కన్నారం వరకు రోడ్డు విస్తరణ, కోతికల్ నుంచి కన్నారం వరకు రోడ్డు వెడల్పు, పాఠశాలకు అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రానికి షెడ్డు, ప్రహరీ గోడ తదితర సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కట్కూరు నుంచి కన్నారం వరకు గ్రామస్థులు రోడ్డు విస్తరణ చేస్తే, రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలో రూ.50 లక్షల వరకు సీసీ రోడ్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.కట్కూరు నుంచి కొత్తకొండ వరకు ఇప్పటికే రోడ్డు నిర్మించామని, కన్నారం వరకు రోడ్డు అభివృద్ధిని కూడా ప్రాధాన్యత క్రమంలో చేపడతామని చెప్పారు. హుస్నాబాద్ నుంచి జనగాం వెళ్లే బస్సులను కట్కూరు మీదుగా నడిపించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

**గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం**

హుస్నాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేయడం తన బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ కోసం ప్రభుత్వం రూ.250 కోట్లు విడుదల చేసిందని, భూములు ఇచ్చిన వారికి పరిహారం చెల్లించామని తెలిపారు. త్వరలోనే కాలువల తవ్వకాలకు టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామంలో సుమారు 900 ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శిస్తారని చెప్పారు.

**అక్కన్నపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**

అక్కన్నపేట మండలం ఏర్పడి చాలా సంవత్సరాలు అయినప్పటికీ గతంలో తగిన ప్రభుత్వ కార్యాలయాల సౌకర్యం లేదని, ప్రస్తుతం ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలను తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. జనగాం వైపు ఫోర్‌లైన్ రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.హుస్నాబాద్ నియోజకవర్గాన్ని విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

**పాఠశాలల బలోపేతానికి చర్యలు**

ఎంఈవో కోరిన మేరకు కట్కూరు ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, విద్యార్థుల సంఖ్య పెంచేలా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.విద్యార్థులు, యువత మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా మైదానాలకు వెళ్లి కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే సర్టిఫికెట్ల ద్వారా ఆర్మీ, పోలీస్ తదితర ఉద్యోగాల్లో అవకాశాలు లభిస్తాయని తెలిపారు. హుస్నాబాద్ మినీ స్టేడియంలో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేశామని, నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో క్రీడా సామగ్రి అందిస్తున్నామని తెలిపారు. కట్కూరు గ్రామానికి క్రికెట్ కిట్, వాలీబాల్ తదితర క్రీడా సామగ్రితో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి**

గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. స్టీల్ బ్యాంకులను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.కట్కూరు గ్రామంలోని 4 వీవో సంఘాలకు 1,200 స్టీల్ బ్యాంక్ కిట్ల చొప్పున 13 రకాల వస్తువులు అందించామని తెలిపారు. హోటళ్లకు కూడా ఒక్కొక్కరికి 100 స్టీల్ గ్లాసులు అందించామని చెప్పారు.

**పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలి**

పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. అప్లికేషన్ ప్రక్రియ కు ఈరోజు చివరి గడువు అని వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, హెచ్ఐవీ బాధితులు అర్హత ఉంటే పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే 45 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

**సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలి**

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే 3 కిలోవాట్లకు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని మంత్రి తెలిపారు. అక్కన్నపేట మండలాన్ని సోలార్ ఘర్ పథకం కింద పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, పక్కనే ఉన్న రామవరం గ్రామాన్ని సోలార్ విలేజ్ గా ఎంపిక చేశామని ప్రజలు తమ అవసరాలకు విద్యుత్ వినియోగించుకుని మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించుకునే అవకాశం ఉందని వివరించారు.భూభారతి లో కూడా అక్కన్న పేట మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేశామని తెలిపారు.

**జలసిరి, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి**

జలసిరి పథకం కింద ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఒక్కో ఇంకుడు గుంతకు ప్రభుత్వం రూ.6,500, పొలంకుంటకు రూ.1.30 లక్షల వరకు అందిస్తుందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం తో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నం దున రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని కోరారు.

**ఆరోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

14–15 సంవత్సరాల వయసు గల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు అందుబాటులో ఉన్న టీకా కార్యక్రమాలను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.గ్రామంలో నీటి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ రమేష్, డీపీఓ రవీందర్, గ్రామ సర్పంచ్ కోడముంజ బాలరాజు, పంజా రాజయ్య సింగిల్ విండో సొసైటీ చైర్మన్ , జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ కు పకడ్బందీగా ఏర్పాట్లు.
- ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి
- సమ్మిట్ విజయవంతానికి సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు
- సమావేశానికి హాజరైన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ–పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా–కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు.



**ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమం**

సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వివిధ రంగాల్లో అభివృద్ధి అవకాశా లను ప్రచారంలో ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు. సమ్మిట్ ఏ ర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ రోజువారీ పురోగతి నివేదికను రూపొందించి తనకు అందజేయాలని ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రతి కమిటీకి అప్పగించిన బాధ్యతలు, వాటి అమలు తీరు, పెండింగ్ అంశాలు, తీసుకోవాల్సిన తదుపరి చర్యలను నివేదికలో పొందుపరచాలని సూ చించారు. తెలంగాణను పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా ప్రపం చానికి పరిచయం చేసేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026ను నిర్వహించాలని, ఇందుకోసం ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఒకే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్, ఫ్యూచర్ సిటి సిఎండి శశాంక, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్ తదితరులు ఉన్నారు.

## శాసన పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన శాసన మండలి (లెజిస్లేచర్) కమిటీల ప్రారంభ సమావేశం

- హాజరైన శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్.
- హాజరైన అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య గారు, సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, పి రాకేశ్ రెడ్డి, యాదవ రెడ్డి.
- వన్యప్రాణులు మరియు పర్యావరణ కమిటీ చైర్మన్ హోదాలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అనీల్ జాదవ్.
- ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సభలలో అన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం ఉండకపోవచ్చని, అలాంటి అంశాలను లోతుగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రజల సంక్షేమం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజాధనం సద్వినియోగం వంటి అంశాలపై కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంచనాల కమిటీ ప్రభుత్వ శాఖలకు కేటాయిస్తున్న నిధులు సక్రమంగా, లక్ష్యాలకు అనుగుణంగా వినియోగమవుతున్నాయా అనే అంశాన్ని పరిశీలిస్తూ ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేయాలని అన్నారు.వన్యప్రాణి & పర్యావరణ పరిరక్షణ కమిటీ పర్యావరణ పరిరక్షణతో పాటు అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని, భావితరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా సౌకర్యాల కమిటీ ప్రజాప్రతినిధులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలించి మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని అన్నారు. గ్రంథాలయ కమిటీ శాసనసభ, శాసన మండలి సభ్యులకు అవసరమైన సమాచారాన్ని, చట్టాలు, నివేదికలు, పరిశోధన పత్రాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని శాసనసభ గ్రంథాలయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.




**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ప్రసంగం...**

వన్యప్రాణులు మరియు పర్యావరణ కమిటీ కేవలం ప్రభుత్వ చర్యలను సమీక్షించే బాధ్యతకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో జీవనానికి ఆధారమైన అడవులు, వన్యప్రాణులు, జల వనరులు, గాలి మరియు పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడంలో కీలకమైన బాధ్యతను కలిగి ఉన్నది. చైర్మన్ గా నా పదవీకాలంలో పర్యావరణం మరియు వన్యప్రాణుల పరిరక్షణకు సంబంధించి కమిటీ సభ్యులు నిర్మాణాత్మకమైన సూచనలు మరియు సహకారం అందించాలి.శాసనమండలి గ్రంథాలయం కేవలం పుస్తకాల సమాహారం మాత్రమే కాదు, అది మన శాసనమండలికి జ్ఞాన కేంద్రం మరియు సంస్థాగత చిహ్నం. సభలో చట్టాలు, బిల్లులపై చర్చల సమయంలో శాసనమండలి గ్రంథాలయం విలువైన సమాచారాన్ని అందిస్తుంది. గౌరవ సభ్యులందరూ తప్పకుండా శాసనమండలి గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి. తద్వారా గతంలో జరిగిన చర్చలు, రికార్డులను అధ్యయనం చేయడం ద్వారా సభ్యులు మరింత జ్ఞానంతో స్పష్టతతో, ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలరు.సౌకర్యాల కమిటీ ప్రధానంగా సభ్యుల నివాస వసతులు, పరిశుభ్రత, నిర్వాహణ, ఆహార, క్యాటరింగ్, వైద్య సౌకర్యాలు, భద్రత వంట అంశాలపై దృష్టి సారిస్తుంది.ముఖ్యంగా మాజీ సభ్యుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. వారు అందించిన విలువైన సేవల కృషిని గౌరవి రాలు కృషి చేయాలి. ముఖ్యంగా వైద్యం, పెన్షన్ కు సంబంధించిన సౌకర్యా లు తక్షణమే పరిష్కరించాలి.కమిటీ సభ్యులు అందరికీ అనుకూలమైన, ఆధునికమై రూపొందించడంలో తమవంతు కృషి చేసి విలువైన సూచనలు, సలహాలను అందించాలి.అంచనాల కమిటీ ప్రజాధనం దుబా రా కాకుండా ప్రతి శాఖ నుండి సమాచారాన్ని తెప్పించుకుని క్షుణ్ణంగా పరిశీలించి, చేయాలి.కమిటీలు ప్రభుత్వ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలి.

# వెయ్యి రోజుల రేవంతన్న పాలన... తెలంగాణకు కొత్త దారి

తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాగిన ఈ వెయ్యి రోజుల పాలన... రాష్ట్ర రాజకీయాల్లో ఒక ముఖ్యమైన దశ. ప్రజల అవసరాలను ముందుగా పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు... ఇలా అన్ని వర్గాలకు అండగా నిలిచేలా పాలన సాగింది. సంక్షేమం ఒక వైపు... అభివృద్ధి మరో వైపు. రెండింటినీ కలిపి ముందుకు తీసుకెళ్లడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ప్రత్యేకత. రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఎంతో ప్రాధాన్యమైనవి. రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ చేయడం ద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు ఊరట లభించింది. రైతు భరోసా కింద వేల కోట్ల రూపాయల పెట్టుబడి సాయం అందింది. సన్నవడ్లకు బోనస్ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లను వేగంగా చేపట్టారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతు సంక్షేమం అంటే కేవలం రుణమాఫీ కాదు. రైతుకు సాగునీరు, ఉచిత విద్యుత్తు, పంట బీమా, మార్కెట్ కూడా కావాలి. ఈ అన్ని అంశాలను కలిపి రైతుకు అండగా నిలవాలన్న ఆలోచన ప్రభుత్వ చర్యల్లో కనిపిస్తోంది. మహిళల విషయంలోనూ ప్రజా ప్రభుత్వం కొత్త మార్పుకు శ్రీకారం చుట్టింది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించింది. గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తోంది. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తోంది. ఇవి నేరుగా కుటుంబాల ఖర్చును తగ్గించే పథకాలు. అంతేకాదు... మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు అందిస్తూ వారిని ఆర్థికంగా బలపరిచే ప్రయత్నం చేస్తోంది. పాఠశాల యూనిఫాంల తయారీ, చీరల ఉత్పత్తి, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి అవకాశాలను మహిళా సంఘాలకు కల్పిస్తోంది. మహిళలకు సాయం చేయడం ఒక విషయం. మహిళల చేతిలో ఆదాయం పెట్టడం మరో విషయం. రెండో దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ముందుకు తీసుకెళ్లడం కూడా ప్రభుత్వ ముఖ్య నిర్ణయాల్లో ఒకటి. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, సామాజిక భద్రతా పింఛన్లను విస్తరించడం ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. సామాజిక న్యాయం విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల, సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించింది. ఏ వర్గం పరిస్థితి ఎలా ఉందో తెలుసుకునే ప్రయత్నం చేసింది. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు చర్యలు తీసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం బిల్లులను శాసనసభలో ఆమోదించింది. ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాదు. అవకాశాల్లో సమానత్వం ఉండాలి. వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలి. అన్న ఆలోచనకు ఇది నిదర్శనం. యువతపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రాధాన్యం ఇచ్చింది. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4, డీఎస్సీ, పోలీసు నియామకాలు వంటి ప్రక్రియలను ముందుకు తీసుకెళ్లింది. వేలాది ఉద్యోగాల భర్తీతో యువతలో కొత్త ఆశలు పెరిగాయి. అదే సమయంలో ఉద్యోగం కోసం ఎదురుచూసే యువతకు నైపుణ్య శిక్షణ కూడా అందిస్తోంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, టాస్క్, టీ–హబ్, టీ–వర్క్స్ వంటి సంస్థలను ఇందుకోసం ఉపయోగిస్తోంది. యువతకు




ఉద్యోగం ఇవ్వడమే కాదు.. ఉద్యోగం పొందే నైపుణ్యం ఇవ్వాలన్నది రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఆలోచన. విద్యారంగంలోనూ మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తోంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, ప్రీ–ప్రైమరీ తరగతులు, విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకా హా రం వంటి కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు కూడా మంచి విద్య అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం పెద్ద నిర్ణయం. కొత్త మెడికల్ కాలేజీలు, టిమ్స్ ఆసుపత్రులు, నూతన ఉస్మానియా ఆసుపత్రి వంటి భారీ ప్రాజెక్టులు ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నాయి. పేదవాడికి ఖరీదైన వైద్యం భారంగా మారకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. పాలనలోనూ మార్పు తీసుకురావడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నించింది. భూ భారతి, భూధార్, ప్రజావాణి, ఈ–ఆఫీస్, డిజిటల్ కేబినెట్, వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలు వంటి చర్యలు పాలనను ప్రజలకు దగ్గర చేశాయి. ప్రజలు అధికారుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం కాకుండా.. అధికారులు ప్రజల వద్దకు వెళ్లాలి అన్న విధానం ప్రజావాణి, గ్రామసభలు, వార్డుసభల్లో కనిపిస్తోంది. అభివృద్ధి విషయంలో ప్రభుత్వం పెద్ద లక్ష్యాలతో ముందుకు వెళ్తోంది. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్లు, విమానాశ్రయాల అభివృద్ధి వంటి ప్రాజెక్టులు రాష్ట్ర మౌలిక వసతులకు కొత్త రూపు ఇవ్వనున్నాయి. చెరువుల పరిరక్షణ, నాలాల అభివృద్ధి, మూసీ పునరుజ్జీవనం వంటి కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యం ఇచ్చింది. పెట్టుబడుల విషయంలోనూ తెలంగాణకు కొత్త గుర్తింపు తీసుకురావాలన్న ప్రయత్నం కనిపిస్తోంది. ఐటీ, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్లు వంటి కొత్త రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రపంచస్థాయి సంస్థలను హైదరాబాద్‌కు తీసుకు రావడం ద్వారా నగరాన్ని అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. ఇక తెలంగాణ రైజింగ్–2047 రాష్ట్ర భవిష్యత్తుపై ప్రభుత్వం పెట్టుకున్న పెద్ద లక్ష్యం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యం ముందుంది. భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దే ప్రణాళిక కూడా ఇందులో భాగమే. వెయ్యి రోజుల పాలనలో ఎన్నో పథకాలు వచ్చాయి. ఎన్నో నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నో ప్రాజెక్టులు ప్రారంభ మయ్యాయి. అయితే పాలనకు అసలు కొలమానం ఒక్కటే.. ప్రజల జీవితాల్లో ఎంత మార్పు వచ్చింది? రైతుకు భరోసా వచ్చిందా? మహిళకు ఆర్థిక బలం పెరిగిందా? యువతకు ఉద్యోగం దొరికిందా? పేదకు ఇల్లు చేరిందా? విద్యార్థికి మంచి విద్య అందుతోందా? సామాన్యుడి పని ప్రభుత్వ కార్యాలయంలో సులభంగా జరుగుతోందా? ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానమే ప్రజాపాలనకు నిజమైన విజయాన్ని నిర్ణయిస్తుంది. వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు మరో పెద్ద దశలోకి అడుగుపెడుతోంది. ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాలను మరింత వేగంగా అమలు చేయాలి. ప్రారంభించిన ప్రాజెక్టులను పూర్తి చేయాలి. పెట్టుబడులను వాస్తవ పరిశ్రమలుగా మార్చాలి. వాటి ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించాలి. వెయ్యి రోజులు ఒక మైలురాయి మాత్రమే. తెలంగాణను మరింత బలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయాణం ఇంకా ముందుంది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చూపిస్తున్న దిశ స్పష్టంగా ఉంది. సంక్షేమాన్ని కొనసాగిస్తూ.. అభివృద్ధిని వేగవంతం చేయడం. ప్రజలకు తక్షణ ప్రయోజనం అందిస్తూ.. భవిష్యత్తు తరాలకు బలమైన తెలంగాణను అందించడం. అదే ప్రజాపాలనకు బలం. అదే తెలంగాణ రైజింగ్‌కు పునాది. అదే రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్త తెలంగాణ దిశ.


మిద్దె శ్రీనివాసులు,టీపీసీసీ కోఆర్డినేటర్.

## ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

- ఘనంగా డాక్టర్ సూరం విష్ణువర్ధన్‌రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 31:**

సమాజ సేవలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయమని బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. విద్యార్థులను విద్యావంతులుగా తీర్చి దిద్దడమే కాకుండా.. వారిని సమాజాభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దే బాధ్యత కూడా ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. ఉపాధ్యా యుడు తరగతి గది నుంచి బయటకు వచ్చినా.. విద్యార్థుల హృదయాల నుంచి ఎప్పటికీ బయటకు రారని అన్నారు.రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం తాళ్లపల్లిలోని జెడ్పీహెచ్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూరం విష్ణువర్ధన్‌రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం నిర్వహించిన అభినందన సభకు ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది బాధ్యతతో కూడిన సేవ అని అన్నారు. ఒక తరం భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తర అవకాశం ఉపాధ్యాయులకు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ బాధ్యతను డాక్టర్ సూరం విష్ణువర్ధన్‌రెడ్డి నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావంతో నిర్వర్తించారని కొనియాడారు.వి ద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు.. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి, లక్ష్యాలను ఎలా సాధించాలి, మంచి పౌరులుగా ఎలా ఎదగాలి అనే విలువలను కూడా ఆయన బోధించారని



గుర్తుచేశారు. ఆయన వద్ద విద్యనభ్యసించిన పలువురు విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగుతుండటం ఆయన సేవలకు నిదర్శనమన్నారు.ఉద్యోగ బాధ్యతల నుంచి పదవీ విరమణ చేస్తున్న ప్పటికీ.. ఉపాధ్యాయుడిగా డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి చూపిన ప్రభావానికి మాత్రం పదవీ విరమణ ఉండదని ఎమ్మెల్సీ అన్నారు. ఆయన విద్యార్థుల జీవితాల్లో నాటిన జ్ఞానపు విత్తనాలు భవిష్యత్తులోనూ మంచి ఫలాలను అందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని డాక్టర్ సూరం విష్ణువర్ధన్‌రెడ్డికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## దళితుడికి ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలి

- కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ డిమాండ్

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

ఫాంహౌస్‌కే పరిమితమై ప్రజాధనాన్ని వృథా చేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తక్షణమే ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. 12 ఏళ్ల క్రితం దళితుడ్ని ముఖ్య మంత్రిని చేస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కిన కేసీఆర్‌కు.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఓ దళిత ఎమ్మెల్యేని లెజిస్లేటివ్ పార్టీ లీడర్‌గా నియమించాలన్నారు. అప్పటి వరకు కేసీఆర్, కేటీఆర్‌లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.గడిచిన వెయ్యి రోజుల్లో కేసీఆర్ అసెంబ్లీలో ఒక్కసారి కూడా పెదవి విప్పలేదని, ఏ ఒక్క రోజు కూడా పూర్తిస్థాయిలో సభకు హాజరుకాలేదని ఇందిరా శోభన్ విమర్శించారు. ప్రజల కోసం పనిచేయ కుండానే, ప్రతిపక్ష నేత హోదాలో మాత్రం అన్ని రకాల సౌకర్యాలను దర్జాగా అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఈ వెయ్యి రోజుల్లో కేసీఆర్ కేవలం జీతభత్యాల కింద రూ.1,24,40,000 అందుకున్నారన్నారు. ఆయన ఉంటున్న ఎర్ర వెల్లి ఫాంహౌస్, నంది నగర్ ఇళ్లకు పహారా కోసం 57 మంది సిబ్బంది, పీఏలు, బుల్లెట్ ప్రూఫ్ సహా 4 కార్లను ప్రభుత్వం కేటాయించిం దన్నారు. వీటన్నింటికీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా రూ.21 కోట్లు ఖర్చు చేసిందని ఆమె ఆరోపించారు. ఇంతలా ప్రజాధనంతో సౌకర్యా



లు అనుభవిస్తున్న కేసీఆర్.. వాటిని కేవలం ఫాంహౌస్ నుంచి నంది నగర్‌కు వెళ్లడానికి, ఆసుపత్రుల్లో ఉన్న బంధువులు, పార్టీ నేతలను పరామర్శించడానికి మాత్రమే వాడుకుంటు న్నారని ఇందిరాశోభన్ విమర్శించారు.ప్రజల కోసం కనీసం ఒక్కరోజు కూడా పని చేయకుం డా, ప్రజాధనాన్ని దుర్వి నియోగం చేస్తున్న కేసీఆర్‌కు ప్రతిపక్ష నేతగా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని, నిజంగా దళితులపై ప్రేమ ఉంటే బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా ఒక దళితుడికి అవకాశం కల్పించాలని ఇందిరా శోభన్ డిమాండ్ చేశారు.

## నేటితో ప్రజా ప్రభుత్వానికి 1000 రోజులు పూర్తి అవుతున్న సందర్భంగా... మంత్రి వాకిటి శ్రీహరి పత్రికా ప్రకటన

- ప్రజాపాలనలో 1000 రోజులు.. తెలంగాణ ప్రగతికి కొత్త దిశ- మంత్రి వాకిటి శ్రీహరి
- తెలంగాణ అభివృద్ధి నమూనా దేశానికి దిక్సూచిగా నిలుస్తుంది- మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారికి, మంత్రులు, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలకు మంత్రి వాకిటి శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.ఈ 1000 రోజుల్లో రైతు సంక్షేమం, పేదల భరోసా, యువతకు ఉద్యోగాలు, విద్య, సామాజిక న్యాయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ, రైతు భరోసా పెంపు, గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొ చ్చాయన్నారు.బీసీ కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభు త్వం పెద్దపీట వేసిందన్నారు. 1000 రోజులు ఒక మైలురాయి మాత్రమేనని.. ప్రజల సంక్షే మం, తెలంగాణ అభివృద్ధి కోసం రాబోయే



రోజుల్లో మరింత వేగంగా పనిచేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

## ఆరుట్ల శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో గౌడ సంఘం పెద్దల సహకారంతో శివస్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- 26వ సోమవారం అన్నదాన ప్రభువు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్

**మంచాల వెలుతురు ఆగస్టు 31:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సోమ వారం గౌడ సంఘం పెద్దల సహకారంతో దాతల సహకారంతో శివస్వాము ల గురుస్వామి లొంగ రి యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు26 వసోమవారం ఇబ్రహీంప ట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ముందుగా సాతిరి ఎల్లేష్ గౌడ సంఘం అధ్యక్షుడు తంగడిపల్లి నరేందర్ గౌడ్ శ్రీమహాలక్ష్మి సిండి కేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజుగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ కొత్తపల్లి శేఖర్ గౌడ్ భక్తులతో కలిసి శివలింగానికి కంఠమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలుచేసి అనంతరం భ క్తులకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హా



జరై అన్నదాన ప్రసాదం స్వీకరించారు ఈకార్య క్రమంలో అయ్యప్పస్వాముల గురుస్వాములు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ లొంగరి దాసు ఇందిరమ్మకమిటీ సభ్యుడు చెరుకు నరసిం హగౌడ్ కొత్తపల్లి మహేందర్ గౌడ్ కాసుల జంగయ్య పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ సిద్ధగోని రమేష్ గౌడ్ భక్తులు గురుస్వామి వినోద్ నాయక్ బత్తుల ఎల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.



## భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

భూ భారతి రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురంలో దాదాపు 60 ఏళ్లుగా పరిష్కారం కాని అసైన్డ్ భూముల సమస్యను భూ భారతి రీ-సర్వే ద్వారా పరిష్కరించి, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆ ధార్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, ఆ తర్వాత ఇంతవరకు సమగ్ర సర్వే జరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం కూడా భూముల సమగ్ర సర్వేపై కనీసం ఆలోచన చేయలేదని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూ యజమానులకు అండగా నిలిచేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రాన్ని భూ వివాదాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.ప్రతి అంగుళం భూమిని సర్వే చేసి, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తిలో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3,400 ఎకరాలకు పట్టాలు అందించామని, ఇప్పుడు నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ భూభారతి ద్వారానే సాధ్యమవుతున్నాయని అన్నారు.నారాయణపురంలో ఇంకా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సుమారు 150 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### ప్రజలే మా బలం.. ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతామని అన్నారు.ఇందిరమ్మ పరిపాలనలో రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశామని గుర్తుచేస్తూ.. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు అందుబాటులో లేని గత రెవెన్యూ మంత్రులు ఇప్పుడు భూ సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి దశాబ్దాలుగా ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని బీఆర్‌ఎస్‌కు ఇప్పుడు ప్రజాప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఏం చేశామో చెప్పుకునే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని, ప్రతిపక్ష నాయకులు చెప్పించుకునే పరిస్థితుల్లో ఈ ప్రజాప్రభుత్వం లేదని అన్నారు.

### నిర్లక్ష్య అధికారులపై కఠిన చర్యలు

అనంతరం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారుల పనితీరుపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు తమ తీరు మార్చుకోవాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అధికారులు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడబోమన్నారు.22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దన్నారు.అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి, రెండు సార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు.ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశాలకు డిప్యూటేషన్ పేరుతో సంతకాలు చేసి కొందరు తహసీల్దార్లు/ఎంఆర్వోలు హాజరు కాకపోవడంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్కరణలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## శివారులోని గల్లీగల్లీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తాం

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో గల్లీగల్లీలోనూ నూతనంగా రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నందున కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో మోడల్ రోడ్లు, స్కై వాక్, జంక్షన్ల అభివృద్ధి, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, వాటర్ డ్రెయిన్స్ నిర్మాణం వంటి వాటితోతోపాటు అభివృద్ధిలో కరీంనగర్ ను తెలుగు రాష్ట్రాల్లోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దబోతున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడేళ్లలో రూ.22 వేల కోట్లకుపైగా నిధులను ఖర్చు చేసినట్లు వివరించారు. సోమవారం రోజున ఉదయం కరీంనగర్ లోని 45వ డివిజన్ మంకమ్మతోట ఎమ్మెల్సీ గోపాల్ రావు బిల్డింగ్ సమీపంలో రూ.70 లక్షల యూఐడీఎఫ్ నిధుల అంచనా వ్యయంతో డ్రెయిన్ పైప్ లైన్, సీసీ రోడ్డు పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిసనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లు, పలువురు బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులోని ముఖ్యాంశాలు...కరీంనగర్ కార్పొరేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కసితో పనిచేస్తున్నా. అందులో భాగంగా కేంద్రం నుండి రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులు తీసుకొచ్చినం. ఇవిగాకుండా మరో రూ.30 కోట్లు వచ్చే అవకాశముంది. దీంతోపాటు కేంద్ర పెద్దలను ఒప్పించి యూసీఎఫ్ జాబితాలో కరీంనగర్ ను చేర్పించి రూ.840 కోట్లు నిధులు తీసుకొచ్చినం. ఆయా నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలను మార్చబోతున్నాం. రూ.630 కోట్లతో కరీంనగర్ లో 40 పీట్లు అంతకంటే ఎక్కువ మోడల్ రోడ్లను 50 కి.మీల మేరకు నిర్మించబోతున్నం. దీంతోపాటు జిల్లా కోర్టు, సివిల్ ఆసుపత్రి, గీతాభవన్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తాం. కరీంనగర్ బస్ స్టేషన్ వద్ద స్కై వాక్ (హైదరాబాద్ ఉప్పల్ తరహాలో) ను నిర్మిస్తాం. నగరంలోని ట్రాఫిక్ జంక్షన్లను గుర్తించి వాటిని కూడా సుందరంగా అభివృద్ధి చేస్తాం. దీంతోపాటు 130 ఎలక్ట్రిక్ వాహనాలను కూడా కొనుగోలు చేసి నగరంలో కాలుష్య రహిత రవాణా సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నాం.నగరంలో చిన్నపాటి వర్షానికే అక్కడక్కడా రోడ్లపై నీరు చేరి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున ఆ సమస్య పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో వర్షపు నీటిని తరలించేందుకు మొత్తం 80 కిలోమీటర్ల పొడవునా డ్రైనేజీ కాలువలను (storm water drains) నిర్మించి అభివృద్ధి చేసేందుకు రూపొందించేందుకు ప్రతిపాదనలను రూపొందించాం. కరీంనగర్ లో ప్రధాన సమస్యగా మారిన డంపింగ్ యార్డ్ అంశం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.80 కోట్లతో డంపింగ్ యార్డ్ శాశ్వత పరిష్కారానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్రతిపాదనలు రూపొందించినం. నగరంలో ఉత్పత్తయ్యే చెత్తను సేకరించి ప్రాసెసింగ్ కేంద్రంలో వేరు చేసి, రీసైకిల్ చేసి శాస్త్రీయంగా పారవేయడం కోసం "ఘన వ్యర్థాల సమగ్ర నిర్వహణ ప్రాజెక్టు – బదిలీ కేంద్రం, ప్రాసెసింగ్ యూనిట్" ను ఏర్పాటు చేయబోతున్నాం. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకుని కరీంనగర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం. అందుకోసం ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని కోరుతున్నా.

## ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి: టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:



- ప్రజాపాలనలో 1000 రోజులు ఓ మైలురాయి
- 1000 రోజుల పండుగలో విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులకు శుభాకాంక్షలు
- రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత
- రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ.. 25 లక్షల మంది రైతులకు రుణ విముక్తి
- రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచాం
- ధాన్యం కొనుగోళ్లు, సన్నవడ్ల బోనస్‌తో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం
- వ్యవసాయ రంగానికి రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేసి రికార్డు సృష్టించాం
- రూ.20 వేల కోట్లకు పైగా రుణమాఫీ.. 25.35 లక్షల మంది రైతులకు లబ్ధి
- రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించాం
- ఉచిత వ్యవసాయ విద్యుత్‌కు రూ.30 వేల కోట్లు ఖర్చు
- సన్నవడ్ల బోనస్‌కు దాదాపు రూ.4 వేల కోట్లు కేటాయింపు
- రైతుబీమాకు రూ.3,500 కోట్లు ఖర్చు చేశాం
- గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- రూ.500కే ఎల్పీజీ సిలిండర్ పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- పేదల ఆశలు నెరవేర్చే దిశగా 16.32 లక్షల కొత్త రేషన్ కార్డుల జారీ
- 1.06 కోట్ల ఆహార భద్రత కార్డులతో 3.43 కోట్ల మందికి ప్రయోజనం
- తెలంగాణ యువతలో విశ్వాసం కలిగించేలా 70 వేలకు పైగా ప్రభుత్వ నియామకాలు
- యువత నైపుణ్యాభివృద్ధికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు
- ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నాం
- పాఠశాలలు, కళాశాలల్లో అల్పాహారం ప్రారంభం
- 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం
- బీసీ కులగణనతో సామాజిక న్యాయానికి పెద్దపీట
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాం
- ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయడం విప్లవాత్మక చర్య
- రైతులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, బలహీనవర్గాలను ప్రభుత్వ విధానాలకు కేంద్రబిందువుగా మార్చాం
- రాహుల్ గాంధీ సామాజిక న్యాయ లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణలో కీలక నిర్ణయాలు

## పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలి: వి. శ్రీనివాస్ గౌడ్

విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆయన కోరారు.న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు జీఓ 97, శక్తి స్కీమ్‌కు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనలకు తమ మద్దతు ప్రకటించారు. సుమారు 80 వేల మంది విద్యార్థులు, 10 వేల మంది ఉపాధ్యాయులు, దాదాపు లక్ష కుటుంబాలు ఈ విధానాల రద్దు కోసం ఆందోళన చేస్తున్నారని తెలిపారు.పాలిటెక్నిక్ విద్య ద్వారా విద్యార్థులు ఇంజినీరింగ్‌తో పాటు ఉన్నత విద్య వైపు వెళ్లే అవకాశాలు ఉన్నాయని, అయితే ప్రస్తుత విధానం వల్ల వారి భవిష్యత్ అవకాశాలు దెబ్బతినే ప్రమాదం ఉందని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పాలిటెక్నిక్ విద్యా విధానాన్ని కొనసాగించాలని సూచించారు.ఐటీఐలను పరిశ్రమలతో అనుసంధానం చేసి విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలను అందించాలని ఆయన అన్నారు. శిక్షణ, అప్రెంటిస్‌షిప్ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఐటీఐలను బలోపేతం చేయాలని కోరారు.పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షల ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో చేరి, బీటెక్, ఎంటెక్ తదితర ఉన్నత విద్యను అభ్యసించి ఇంజినీర్లుగా ఎదిగే అవకాశాలను ప్రభుత్వం పరిరక్షించాలని అన్నారు.రాష్ట్రంలో ఉన్న 59 పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు, విశాలమైన ప్రాంగణాలు అందుబాటులో ఉన్నాయని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఒక్కో కళాశాలకు సుమారు 20 నుంచి 30 ఎకరాల వరకు భూమి ఉందని, వేల కోట్ల రూపాయల విలువైన ఈ భూములను ఇతర అవసరాలకు వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నించకూడదని అన్నారు. విద్యా సంస్థల భూములను విద్యార్థుల భవిష్యత్ అవసరాలకే వినియోగించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.14 వేల కోట్ల మేర ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. బకాయిలను వెంటనే విడుదల చేసి, పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.అలాగే నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటించి, విద్యార్థులు, నిరుద్యోగులు, యువతతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాకేష్ దత్త, జయంత్ యాదవ్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతల తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం

- బీజేపీ ఆఫీస్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేసి, కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?
- రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా?
- పట్టపగలు బీజేపీ ఆఫీస్ పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా?
- కాంగ్రెస్ కు తొత్తులుగా పనిచేస్తున్నారా?
- నగరం నడిబొడ్డునున్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా?
- యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం చేస్తుంటే అక్కడ పోలీసులెందుకు లేరు?
- పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదు
- మా సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలుంటాయ్
- ఖబడ్దార్ కాంగ్రెస్ నేతలారా.... మేం తలుచుకుంటే బయట తిరగలేరు
- సాయంత్రంలోపు బాధ్యులను అరెస్ట్ చేసి చట్టం ముందు నిలబెట్టాలి
- లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలుంటాయ్
- బీజేవైఎం కార్యకర్తలు తలుచుకుంటే యూత్ కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరు



- కాంగ్రెస్ నాయకత్వం తక్షణం స్పందించాలి
- లేకపోతే కాంగ్రెస్ కార్యాలయాలను బీజేపీ శ్రేణులు దిగ్బంధిస్తాం
- జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుంది
- బీజేపీ ఆఫీస్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేసి, కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు లేకపోవడంపై ఆరా
- పట్టపగలు బీజేపీ ఆఫీస్ పై దాడి చేస్తుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ఆగ్రహం
- ఈ ఘటనపై వివరణ కోరిన కేంద్ర మంత్రి
- తక్షణమే ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని కోరిన బండి సంజయ్

వెలుతురు హైదరాబాద్ ఆగస్టు 31:

## చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 31:

చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పెన్షన్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ఈ నెల 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులను ఆహ్వానించింది. నేటితో గడువు ముగియగా.. దరఖాస్తు చేయని వారు ఇంకా ఉండటంతో వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించింది. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com